# శ్రీ శ్రీ శ్రీ నల్లమస్తాన్‌బాబా గారి దివ్యలీలలు

## (శ్రీ హజరత్ కాలే మస్తాన్ షా వలియా)

## (1685-1895)




**శ్రీ హజరత్ కాలేమస్తాన్ షా వలియా దర్గా**

**(శ్రీ సద్గురు నల్లమస్తాన్‌బాబా సమాధి మందిరము)**

**(గుంటూరు-చిలకలూరిపేట హైవే మీద)**

**నగరపాలెం, జి.టి. రోడ్డు, గుంటూరు-522007**

**శ్రీ నల్లమస్తాన్‌బాబా గారి దివ్యలీలలు**

**మొదటి ముద్రణ - 2012**

**ప్రతులు - 2000**

**అంకితము: శ్రీ భరద్వాజ మాస్టారుగారి పాదపద్మములకు**

**మూలం:**

1. శ్రీ హజరత్ కాలే మస్తాన్ షా వలియా సంక్షిప్త జీవిత చరిత్ర
సంకలనము : ఎం. సాంబయ్య

2. సేకరణ: ప్రసాద్

**ప్రాప్తిస్థానము (కాపీల కొరకు) :**

**1. శ్రీ సాయి మాస్టరు సేవాట్రస్టు**
**గొలగమూడి, నెల్లూరు జిల్లా - 524 321**
**మరియు**
**2. శ్రీ కాలే మస్తాన్ షా వలియా (నల్లమస్తాన్‌బాబా) సమాధి మందిరము,**
**నగరంపాలెం, జి.టి. రోడ్డు, గుంటూరు - 522007**

**వెల :**

Please visit **www.saimastersevatrust.org**

## నల్లమస్తాన్‌బాబా సమాధి మందిరమునకు దారి

1. గుంటూరు, నగరంపాలెం, జి.టి. రోడ్డులో (గుంటూరు, చిలకలూరిపేట హైవేలో) నల్ల మస్తాన్ దర్గా వున్నది.
2. రైల్వే స్టేషను లేదా బస్టాండు నుండి 20 లేదా 25 రూ॥ ఆటో చార్జీ.
3. **దర్గా ఎల్లవేళలా (24 గంటలు) తెరిచి ఉంటుంది.**
4. దర్గాలో భక్తులు వుండే సదుపాయం కలదు.

# నల్లమస్తాన్‌బాబా జీవితం, దివ్యలీలలు

శ్రీ మస్తాన్‌వలీ(బాబా)వారు తమిళనాడులోని తిరుచునాపల్లిలో సయ్యద్ వంశంలో పుట్టి తమ బాల్యం అక్కడే గడిపినారు. బాల్యం నుండే వారు దైవోన్మత్తులు. బాల్యంలోనే ఆయన యిల్లు విడిచి పల్లెలు, పట్టణాలు తిరిగి అడవిలో నివసించి కఠినమైన తపస్సు చేసి యోగ సిద్ధులతోపాటు ఆత్మసాక్షాత్కారం పొందినారు. వారు ఎన్ని సంవత్సరాలు ఎక్కడెక్కడ తిరిగారో, ఎక్కడెక్కడ వున్నారో తెలియదు కానీ శత వృద్ధులుగా గుంటూరు వచ్చి అక్కడ పరిసరాల్లో తిరిగి చివరికి గుంటూరులోనే సమాధి అయ్యారు. వారు పుట్టిన తేది తెలియదు. ఆయన తమ శరీరం చాలించింది మాత్రం 23-5-1895. 20వ శతాబ్దం ప్రారంభంలో కడు వృద్ధులు చాలామంది తమ చిన్నతనంలోనే మస్తాన్‌బాబావారు అతి వృద్ధులుగా వుండేవారని, గడచిన 80 సంవత్సరాలనుండీ వారిలో ఎట్టి మార్పులేకుండా వున్నారని చెప్పేవారు.

పంగులూరు వీరరాఘవులుగారు వ్రాసిన ఆంధ్ర మహాభక్త విజయంలో మస్తాన్‌వలీ 250 ఏళ్ళు లేదా కనీసం 200 సంవత్సరాలు జీవించారన్నారు. పంగులూరువారు తమ ఆంధ్ర మహా భక్త విజయం రచించేనాటికి మస్తాన్‌బాబాను దర్శించినవారు, సేవించినవారు గుంటూరులో చుట్టు ప్రక్కల గ్రామాలలో చాలామంది వుండేవారు. కనుక మస్తాన్‌బాబావారు సుమారు క్రీ॥శ॥ 1685 ప్రాంతంలో జన్మించి వుంటారని భావించవచ్చు.

నెల్లూరు జిల్లా పామూరు నివాసి షేక్ మదార్ సాహెబ్ 1880 నాటి నుండి మస్తాన్ బాబావారిని సేవిస్తూ, బాబావారు సిద్ధి పొందిన తర్వాత చాలాకాలం ఆయన దర్గా వద్ద అర్చన చేస్తూ 1920 ప్రాంతంలో చనిపోయినారు. ఈ మదార్ సాహెబ్ గారి ద్వారానే నల్లమస్తాన్ బాబావారి జీవిత విశేషాలు, మహిమలు తెలియవచ్చినవి.

మస్తాన్‌బాబావారు పిచ్చివానివలె వుండేవారు. తొలిదినాల్లో ఒక కావడి మోస్తూ తిరిగేవారు. కావడికి ఒకవైపు చిలపరాళ్ళ గంప, రెండవవైపు చింపిరి గుడ్డల గంప వుండేవి. ఆయన వెంట రెండు కోళ్ళు, ఒక మేక వుండేవి. ఏసుప్రభువు శిలువతో లోకుల పాపభారం మోసినట్లుగా మస్తాన్‌బాబావారు కావడితో తమ భక్తుల పాపభారం మోస్తున్నట్లుగా వుండేది. మస్తాన్‌బాబావారు గొప్ప వలీ అని తెలుసుకొన్న కడప నివాసి ఒక మహమ్మదీయ వర్తకుడు వచ్చి బాబావారు నిలువ నీడ లేకుండా అక్కడక్కడా చెట్ల నీడన, పుట్ట దగ్గర పడి వుండటం చూసి గుంటూరు సంగడిగుంటలో ఒక యిల్లు కట్టి

శ్రీ బాబావారికి సమర్పించినాడు. ఆ యింట్లోనే బాబావారు, ఆయన శిష్యులు కొంతకాలం వున్నారు. ఇప్పటికీ బాబావారి దర్గాకు ఆ యింటి నుండి పూజాద్రవ్యాలు ఆనవాయితీ ప్రకారం తీసుకునే వెళతారు.

**బాబాగారు అనిద్రాయోగి. వారు పడుకొని వుండగా ఎవరూ చూడలేదు. వారు ఎప్పుడూ తిరుగుతూనో, కూర్చుండో, దైవధ్యానంలోనే వుండేవారు. ఎన్నడూ నడుము వాల్చి పడుకోలేదు.** మస్తాన్‌బాబావారు గుంటూరుకు వచ్చిన తొలిదినాల్లో మెడికల్ కాలేజి దగ్గర మునగ చెట్టు క్రింద వుండేవారు. ఒకనాడు వారు ఆ చెట్టుక్రింద కూర్చున్నప్పుడు ఉరుములతో, మెరుపులతో కుంభవృష్టి కురవసాగింది. అల్లంత దూరాన వున్న వారి మేక వానకు తట్టుకోలేక అరుస్తూ వుంది. ఇంతలో పెళపెళా ధ్వనులతో పిడుగు పడి ఆ మేక చనిపోయింది. ఇంకొంచెం దూరంలో ఒక మనిషి కూడా చనిపోయినాడు. బాబావారు కూర్చున్నచోట వాన లేదు, ఆయన తడవనూ లేదు. ఆయనకి ఏ విధమైన బాధ కలుగలేదు. ఆ దృశ్యం చూసిన వారికి ఆయన యోగనిద్రలో వున్నట్టుగా కన్పడ్డారు. వాన వెలిసిన తర్వాత చుట్టు ప్రక్కల వాళ్ళు వచ్చి అంత కుంభవృష్టి కురిసినా స్వామి వారిపై ఒక్క చినుకైనా పడకపోవటం గమనించి ఆశ్చర్యపడ్డారు. సమాధి నుండి లేచిన మస్తాన్‌బాబావారు తమ మేక చచ్చి పడివుండడం గమనించి దానిని సమీపించి దాని చెంత కూర్చొని కండ్లు మూసుకొని భగవధ్యానం చేసి దాని చుట్టూ మూడు సార్లు తిరిగి దాన్ని స్పృశించి 'ఉఠో' అన్నారు. నిద్రనుండి మేల్కొనినట్లుగా ఆ మేక లేచి ఒంటి మీద నీళ్ళు దులుపుకొని బాబావారి కాళ్ళ సందున దూరింది. అక్కడ మూగిన వారందరూ ఈ అద్భుతం చూసి బాబావారి దైవశక్తిని కొనియాడి, ఆయన మహిమను ఊరంతా చాటినారు. పిడుగుపాటుతో చనిపోయిన వ్యక్తి తల్లి వచ్చి బాబావారి పాదాలపై పడి ఏడ్చి తనకు పుత్రభిక్ష పెట్టవలసినదిగా ప్రార్థించింది. కరుణాసముద్రులైనా మస్తాన్ బాబావారు ఆ శవం వద్దకు పోయి దైవధ్యానం చేసి ఆ శరీరాన్ని తమ దివ్యహస్తాలతో తాకగానే లేచి నిల్చొన్నాడు. అక్కడ చేరిన వందలకొద్ది జనం ఆ అద్భుతం చూసి మస్తాన్‌బాబావారిని స్తుతించి సాష్టాంగపడ్డారు.

## మస్తాన్‌బాబావారి సర్వశక్తిమత్వానికి ఒక ఉదాహరణ

ఒకనాడు భవాని అనే ఆమె బాబావారి కోడిని దొంగిలించి వండుకోవటానికి ఆ మాంసపు ముద్దను తన వంటింట్లో పెట్టుకున్నది.

బయటకు వెళ్ళిన మస్తాన్‌బాబావారు తిరిగి తమ కుటీరానికి తిరిగి వచ్చినారు. కోడి కనపడకపోతే తమ దివ్యదృష్టితో కనిపెట్టినారు. దయాసముద్రులైన మస్తాన్ బాబావారు ఆ స్త్రీని ఉద్ధరించే తలంపుతో ఆమె యింటికి పోయి ఆ మాంసపుముద్ద వైపు చూస్తూ 'భో! భో!' అని పిలచినారు. అది యధాపూర్వాకృతిని ధరించి ప్రాణంతో మస్తాన్‌బాబావారి దగ్గరకు వచ్చింది. ఆయన ఆ కోడిని ఎత్తుకొని ఒడలు నిమురుతుంటే చూచిన భవానీకి ముచ్చెమటలు పోసినవి. భయాశ్చర్యాలతో మస్తాన్‌బాబావారి పాదాలపై పడి క్షమాభిక్ష యాచించింది. ఆనాటినుండి ఆమె మాంసాహారం మానివేసి మస్తాన్‌బాబావారి భక్తురాలై వారిని సేవించి తరించింది.

## మస్తాన్‌వలీగారు ఖండయోగ విద్యలో ప్రావీణ్యం కలవారు.

ఒకనాడు నల్లపాడు గ్రామ సమీపములోని ఒక వైశ్యుని పొలంలో మస్తాన్ బాబావారి తల, మొండెం, కాళ్ళు, చేతులు తెగి పడి వున్నవి. ఆ వైశ్యుడు ఆ దృశ్యం చూసి పరుగెత్తుకి వెళ్ళి ఆ గ్రామంలోని వారికి చెప్పి కొందరిని వెంటబెట్టుకొని వచ్చినాడు. అతను తిరిగి వచ్చేసరికి మస్తాన్ బాబావారు సశరీరంతో ఎప్పటివలె వున్నారు. గ్రామస్తులు అది చూచి ఆ వైశ్యుని గేలి చేసినారు. మస్తాన్‌బాబావారు అతనితో భయపడ్డావా! అంటూ చిరునవ్వు చిందించారు. నల్లపాడు నుంచి వచ్చిన జనం బాబావారిని తమ గ్రామానికి ఆహ్వానించినారు. కానీ వారు గుంటూరుకే తిరిగి వెళ్ళిపోయినారు. ఇది మస్తాన్‌బాబావారు ప్రదర్శించిన ఖండయోగం. శిరిడీ సాయిబాబా, మౌన స్వామి, వాడరేవు లలితానంద సరస్వతీ స్వామి, చీరాల అవధూత, కడప అవధూతేంద్రులు, గుంటూరు రంగన్నబాబుగారు మొదలైనవారు ఈ ఖండయోగం సాధించినట్లు వారి చరిత్రలలో వున్నది. మస్తాన్ బాబావారి ఖండయోగ ప్రదర్శనకు ఇంకొక నిదర్శనం కూడావుంది.

ఒకనాడు బాబావారు కౌపీనం ధరించి ఒక వర్తకుని కొట్టు ముందర దిగంబరంగా, వికార చేష్టలతో కూర్చున్నారు. యింత వృద్ధునకు యీ పిచ్చి వేషాలు, పిచ్చి చేష్టలేమిటి! అని అసహ్యంగా అనుకొన్నాడతను. బాబావారిని అక్కనుంచి లేచి వెళ్ళిపొమ్మన్నాడు. మస్తాన్‌బాబావారు వినలేదు. కొట్టు యజమాని రెండు, మూడుసార్లు గద్దించి పొమ్మన్నాడు. అయినా మస్తాన్‌బాబావారు ఉలకలేదు, పలకలేదు. అక్కడనుండి కదలలేదు. వర్తకుడికి వెర్రి కోపం తలకెక్కింది. అతను తన చేతి కర్రతో

మస్తాన్‌బాబావారిని కొట్టినాడు. ఆ దెబ్బతో వెంటనే బాబాగారి తల, కాళ్ళు, చేతులు విరిగి శరీరమంతా చెదిరిపోయి శరీర అంగాలు చెల్లాచెదురుగా పడిపోయినవి. అది చూచి ఆ వర్తకుడు భయభ్రాంతుడైనాడు. జనమంతా మూగి గోల పెట్టినారు. పోలీసులు వచ్చి విచారించి వర్తకుడ్ని బంధించి చెరసాలలో పెట్టినారు. తునాతునకలై నేలపై పడివున్న మస్తాన్‌బాబావారి శరీర భాగాలను ప్రోగుచేసి వాటిని ఖననం చేయటానికై తీసుకెళ్ళినారు. శ్మశానవాటికకు చేరేసరికి బాబావారి శరీర భాగాలన్నీ అతుక్కొని ఆయన పూర్వరూపంతో లేచి కూర్చున్నారు. ఈ అద్భుతాన్ని చూసిన జనులు, శవవాహకులు పోలీసుస్టేషన్‌కు పరుగెత్తుకెళ్ళి ఆ వార్తను చెప్పినారు. పోలీసులు వచ్చి బాబావారి మహిమను కొనియాడి ఆ వర్తకుడిని విడిచి పెట్టారు.

## మస్తాన్‌బాబాగారి సర్వజ్ఞత్వానికి ఒక ఉదాహరణ

మస్తాన్ బాబావారు గుంటూరులో వుండగా పోలూరు పాపరాజు అనే జ్ఞానయోగి గారి శిష్యులు శ్రీ ఉన్నవ నందయ్య తమ గురువుగారి ఆదేశానుసారం మస్తాన్‌బాబావారిని దర్శించడానికి వచ్చినారు. ఆ సమయాన మస్తాన్‌బాబావారు ఒక మర్రిచెట్టు క్రింద ధ్యానముద్రలో వున్నారు. వారి ఎదుట ఒక నిరుపేద ముసలిరోగి బాధపడుతూ మస్తాన్‌బాబావారి అనుగ్రహం కోసం కాచుకొని వున్నాడు. నందయ్యగారు అక్కడకు చేరిన అరగంటకు మస్తాన్‌బాబావారు కళ్ళు తెరచి ఆ ముసలిరోగిని అనుగ్రహించి ఆశీర్వదించారు. అటు తర్వాత నందయ్యను చూచి నీ దగ్గర వున్న నాలుగణాలు ఆ పేదవానికి యివ్వు అని ఆదేశించారు. నందయ్య దగ్గర అప్పుడు వున్నవి సరిగ్గా 4 అణాలే. బాబావారి సర్వజ్ఞత్వానికి అబ్బురపడుతూ తన దగ్గర వున్న 4 అణాలు ఆ ముసలాయనకు యిచ్చినాడు. మస్తాన్‌వలీ బాబావారు సంతోషించి నిన్ను పాపరాజుగారు పంపినారా? అని ప్రశ్నించినారు. నందయ్య ఆశ్చర్యం రెట్టింపు అయినది. తన దగ్గర 4 అణాల విషయం చూడకుండా చెప్పటమేకాక, తనను ఎవరు పంపిన విషయం కనుక్కోకుండా చెప్పిన మస్తాన్‌బాబావారి సర్వజ్ఞత్వ శక్తికి ఆశ్చర్యపడి తదేకంగా చూస్తున్న నందయ్యతో మస్తాన్‌బాబావారు పాపరాజుగారు చాలా మంచివారు, హిందువుల ఇళ్ళలో పితృకార్యంనాడు భోక్తలు తినకముందు బిచ్చం కూడా పెట్టరు. కాని పాపరాజుగారు తన తండ్రి ఆబ్దికంనాడు భోక్తలు అన్నం తినకముందే నాకు అన్నం పెట్టినారు అన్నారు. గురుచరిత్ర 5వ

అధ్యాయంలో పిఠాపురంవాసులు సుమతి, అప్పలరాజు దంపతులు తమ ఇంట శ్రాద్ధం నాడు భోక్తలకంటే ముందుగా ఒక సన్యాసికి భిక్ష యిచ్చి శ్రీ పాదవల్లభులను సంతానంగా పొందిన సంఘటనను గుర్తు చేస్తుంది ఇది. దత్తాత్రేయుల అనుగ్రహానికి పాత్రులైన అప్పళరాజు వలెనే ఈ పాపరాజు ఎంత పుణ్య పురుషుడో కదా!

## మస్తాన్‌బాబాగారి సర్వజ్ఞత్వానికి మరియొక ఉదాహరణ

గుంటూరు నుండి ఒక యాత్రికుడు కాశీకిపోయి గంగా స్నానం చేసి విశ్వనాధుణ్ణి సేవించి నగరంలో తిరుగుతూ అక్కడ విశేషాలు చూస్తుండగా ఒక పెద్ద మసీదు ముందున్న ఖాళీ స్థలంలో ఒక వృద్ధుడు కనపడ్డాడు. ఆ వృద్ధుడు యీ యాత్రికుణ్ణి చేతితో సైగలుచేసి పిలచి నీది గుంటూరు కదా! అన్నాడు. తనను ఎరిగినవాడు కాబోలు అనుకొని ఈ యాత్రికుడు ఔను అన్నాడు. గుంటూరులో మా మిత్రుడు బాగున్నాడా అని రెండవసారి ప్రశ్నించారు. మీ మిత్రుడు ఎవరు అని ఆ యాత్రికుడు అడిగాడు. అప్పుడు ఆ వృద్ధుడు 'ఆయన మస్తాన్‌వలీగారు, ఆయనను చూచి 200 సంవత్సరాలు అయినది, ఆయన నా బాల్య మిత్రుడు' అన్నారు. యాత్రికుడు విస్తుపోయినాడు. మస్తాన్ బాబావారి క్షేమ వార్త ఆయనతో చెప్పినాడు. ఈ వృద్ధునికి, ఆ మస్తాన్ బాబావారికి 200 సంవత్సరాల పరిచయం అయితే వీళ్ళ వయస్సు ఎంతో కదా! అని భయ, ఆశ్చర్యాలతో ఆ వృద్ధునికి నమస్కరించి తన ఊరికి బయలుదేరినాడు. తానెరుగని వ్యక్తి తనను గుంటూరువాసిగా గుర్తించినటువంటి 200 సంవత్సరాల పుణ్యాత్ముణ్ణి దర్శించినందుకు ఎంతో సంతోషించి గుంటూరుకు తిరిగి వచ్చిన వెంటనే మస్తాన్ బాబావారి దర్శనానికి వెళ్ళాడు. మస్తాన్‌బాబావారు ధ్యాన సమాధిలో వున్నారు. అక్కడ ఎందరో వారి దర్శనానికి కాచుకొని వున్నారు. ఈ యాత్రికుడు కూడా వారితోపాటు మస్తాన్‌బాబావారితో మాట్లాడడానికి ఎదురుచూస్తూ వున్నాడు. ఒక గంట తర్వాత సమాధి స్థితినుండి లేచిన మస్తాన్‌బాబావారు తనను చేరిన ఆప్తుల, భక్తుల మొరలు విని వారిని సమాధాన పరిచి, వారిని ఆశీర్వదించి, ఒక్కొక్కరినీ సాగనంపిన తర్వాత ఈ యాత్రికుడ్ని చూసి నీవు నా స్నేహితుడిని చూచి వచ్చినావా! నా కుశలమడిగిన నా కాశీ మిత్రుడు బాగున్నాడా అంటూ కుశలప్రశ్నలు వేసినారు. ఆ యాత్రికుడు మస్తాన్‌బాబావారు సర్వజ్ఞులు, ఒకరిని మించినవారు ఒకరు, రెండు వందల సంవత్సరాలనుంచీ మీరు స్నేహితులా? మీరేదో సామాన్యమైన

యోగి అనుకున్నాను, యింతటి మహానుభావులని తెలియదు. నా అజ్ఞానాన్ని మన్నించండి అని వేడుకున్నాడు.

## మస్తాన్‌బాబావారు గొప్ప నిగ్రహ స్వభావం కలవారు.

ఒక ముస్లిం యువకుడు బాబావారిని పిచ్చివాడని వెంబడించి గేలి చేసేవాడు. తెలిసిన పెద్దలు అతనిని నివారించినా, అతను మూర్ఖంగా మస్తాన్ పిచ్చివాడే, పిచ్చివాడే, పిచ్చివాడే అంటూ గట్టిగా అరవసాగాడు. 3 రోజులు నిర్విరామంగా మస్తాన్‌వలీ పిచ్చివాడని అరచీ అరచీ చివరకు అతనే పిచ్చివాడైపోయినాడు. అతని తల్లిదండ్రులు కారణం తెలుసుకొని ఆ యువకుడ్ని మస్తాన్‌బాబావారి సన్నిధికి తీసుకొని వెళ్ళి కాళ్ళమీద పడవేసి బ్రతిమిలాడారు. వలీగారు కరుణా సముద్రులు కనుక ఆ యువకుడి నోటిపై తమ దివ్యహస్తం వుంచినారు. ఆ యువకుడి పిచ్చి కూతలు ఆగిపోయినవి. అతడు బాగైనాడు. వెంటనే భయ భక్తులతో బాబావారికి సాగిల పడి, బాబావారి పాదాలపై పడి పశ్చాతాపం పొంది బాబాగారి అనుగ్రహానికి పాత్రులైనారు.

## మస్తాన్‌బాబా రెండు గంటలలో మక్కాకి వెళ్ళి వచ్చారు

ఒకనాడు మస్తాన్‌బాబావారు విజయవాడలో కొందరు ముస్లిం పెద్దలు ఒకచోట కూర్చొని మాట్లాడుకుంటుండగా వచ్చి పలకరించి తమ చేతిలో వున్న బుట్ట అక్కడ పెట్టి తాము మక్కా పోయి వస్తామని, అందాక తమ బుట్టను చూస్తుండవలసిందని చెప్పి వెళ్ళిపోయారు. ఎక్కడ మక్కా, ఎక్కడ విజయవాడ వీడెవడో పిచ్చివాడనుకున్నారు ఆ పెద్దలు. వాళ్ళు చాలాసేపు లోకాభి రామాయణం మాట్లాడుకున్నారు. రెండు గంటల తర్వాత మస్తాన్‌బాబావారు తిరిగి వచ్చి తమ బుట్టను తీసుకున్నారు. పెద్దలు ఆయన అమాయకుడో, పిచ్చివాడో అనుకొని మక్కాకు వెళ్ళి వచ్చావా? అక్కడ విశేషాలేమిటి అని పరిహాసాలాడినారు. బాబావారు వారికి సమాధానంగా తాను మక్కాకు వెళ్ళి వచ్చానని, అక్కడ గొప్ప ఉత్సవం జరుగుతోందని ఆ వేడుకలు చూడడానికి ఎందరో మహాత్ములు వచ్చినారని వివరంగా వర్ణించి చెప్పినారు. బాబావారు అంత వివరంగా చెప్పినా కొందరికి విశ్వాసం కలుగలేదు. కొందరు పెద్దలు ఆనాటి సమయం, తేది గుర్తు పెట్టుకొని మక్కాలో తమకు తెలిసినవారికి ఈ వార్త పంపితే మస్తాన్‌బాబావారు వర్ణించిందంతా వాస్తవమేనని ఆ ఉత్సవానికి వచ్చిన మహాత్ముల్లో గుంటూరు మస్తాన్‌బాబావారు ఒకరని తిరుగువార్త వచ్చింది. అది తెలిసిన విజయవాడ ముస్లింలందరూ మస్తాన్‌బాబావారిని మహమ్మద్ ప్రవక్త వారి అవతారమని భక్తి, శ్రద్ధలతో ఊరేగించారు. సమకాలీన మహాయోగి

సత్తెనపల్లి ఫిరోజీ మహర్షి 1829-1885 వారి ఇంటికి మస్తాన్‌బాబా వారు అప్పుడప్పుడు సమయానికి వచ్చి భోజనం చేసి పోయేవారని మహర్షి జీవిత చరిత్రలో వున్నది. మస్తాన్ బాబావారి మక్కాయాత్ర, ఫిరోజీ మహర్షితో సహ బంతి భోజనం వారి కామగమన తిరోధాన శక్తులకు నిదర్శనం.

## మతమౌఢ్యం కరుడుగట్టిన ముస్తఫా ఖాదర్ గర్వభంగం

నిజాం రాష్ట్రవాసి నూర్ ముస్తఫా ఖాదర్ అనే మత గురువు దేశమంతటా తిరుగుతూ ఇస్లాం మత ప్రచారం చేస్తుండేవాడు. ఒకసారి అతను గుంటూరు వచ్చినారు. అక్కడి ముస్లింలు మస్తాన్‌గారి మహిమలు వర్ణించి చెప్పినారు. ఆయన గొప్పవలీ అనీ, మితభాషి అనీ, దర్శనానికి వచ్చే భక్తులతో ఒకటి, రెండు మాటలాడి సదా ధ్యానంలో ఉంటారనీ, అనిద్రాయోగులనీ, సిద్ధపురుషులనీ, సర్వజ్ఞులనీ వారి ఆశీర్వాదం కోసం హిందూ, మహమ్మదీయ భక్తులు రోజులు, వారాల తరబడి పడిగాపులు పడి ఉంటారనీ చెప్పినారు. మతమౌఢ్యం కరుడు గట్టిన ఖాదర్, అతడు వలీ కాదనీ, అతడు చేసేవి సైతాన్ చేష్ఠలనీ, బూటకాలనీ దుర్భాషలాడుతూ, తన పాండిత్యం ప్రకటించినాడు. అతను నిజమైన ముస్లిం అయితే ధర్మశాస్త్ర విషయాలు తనతో వాదించటానికి రావలసిందిగా సవాల్ చేసినాడు. మస్తాన్‌గారి భక్తులు ఆయన యొక్క గొప్పతనం మరింత మందికి తెలియచేయాలని ఖాదర్ సాహెబ్‌గారి సముఖానికి తోడ్కొని వచ్చినారు. ఖాదర్‌గారు ఖురాన్‌లోని ఆయతులు చదివి మస్తాన్‌వలీగారిని వాటికి అర్థం వివరించమన్నాడు. **మస్తాన్‌గారు వినయంతో తమకు వాటి అర్థం తెలియదనీ, తెలియనక్కరలేదనీ, తానా విషయమై వాదించననీ అన్నారు.** ఖాదర్ సాహెబ్‌గారు కోపంతో 'నీవు ముస్లిమువైయుండి ఖురాన్ అర్థం తెలియనవసరంలేదంటావా? నీవు కాఫిర్‌వి' అని నానా దుర్భాషలాడినారు. మస్తాన్‌వలీగారి మహిమలెరిగిన అక్కడ ముస్లింలు, మస్తాన్‌వలీగారు పండితుడు కాకపోవచ్చుగానీ మహితాత్ముడు, మహానుభావుడు, విరాగి, మహాయోగి, కరుణాసముద్రుడంటూ ఆయన గుణగణాలను వర్ణించినారు. ఖాదర్ సాహెబ్ ఇంకా రెచ్చిపోయినారు. 'నిజమైన ముస్లిం ఖురాన్ వల్లిస్తూ పెద్దల వలన అందులోని ధర్మాలు తెలుసుకుంటూ, ఆచరిస్తూ, దేశసంచారం చేస్తూ, ఇస్లాం మత ప్రచారం చేస్తూ మత వ్యాప్తి చేయాలి, అదే మహమ్మదు ప్రవక్త ఆదేశం' అంటూ వాదించినారు. అక్కడున్న ఒక హిందువు, మస్తాన్‌వలీగారి భక్తుడు భగవంతుని ఏకత్వం, ధర్మైక్యం, సర్వమత

సమానత్వం గురించి మాట్లాడితే ఖాదర్‌సాహెబ్ 'కాఫరుల ధర్మంతో తనకు పనిలేదని' ఈసడించుకున్నాడు. మస్తాన్ ప్రదర్శించే మహిమలు బూటకాలు, గారడీ విద్యలన్నారు. తాను పరీక్షించి నిరూపించాలన్నాడు. అయితే తాము పెట్టే పరీక్షలో మస్తాన్‌గారికి ఏమైనా ప్రమాదం సంభవిస్తే తనది బాధ్యతకాదు, ఆ బాధ్యత ఆయనను పొగిడే శిష్యులదన్నారు. సలసల కాగే నూనెను వలీగారి నెత్తినపోయించినాడు ఖాదర్‌సాహెబ్. అందువల్ల మస్తాన్‌వలీగారి సమాధి స్థితి చెదరలేదు సరికదా, ఆయనకు ఎట్టి హానీ జరుగలేదు. ఖాదర్ భయభ్రాంతుడైనాడు. మస్తాన్‌వలీగారు సమాధి స్థితినుండి బాహ్యస్పృహకు వచ్చేదాకా వేచియుండి క్షమాభిక్ష యాచించి శిష్యుడై నిజాం రాజ్యానికి తిరిగిపోయి మస్తాన్‌గారి మహిమని చాటినాడు.

## బాబా క్షణాలలో ఎద్దులబండితో సహా తెనాలి చేర్పించారు

బాబావారి శిష్యులలో ఒకరు తెనాలిలో పని వుందని, వెళ్ళి సాయంత్రం వచ్చెదనని బాబావారికి చెప్పారు. అప్పుడు బాబావారు నేను కూడా నీ వెంట వచ్చెదని అన్నారు. ఆ శిష్యునికి ఆశ్చర్యము కలిగింది. ఎప్పుడూ లేనిది బాబావారు పిలవకుండా నా వెంట వస్తానన్నారని సందేహం వచ్చింది. ఎద్దుల బండి తీసుకొని, బాబావారిని వెంటతీసుకొని బయలుదేరాడు. మార్గమధ్యమున ఉన్నట్టుండి పెద్ద వర్షం పడుతూ, తుఫానుగా మారింది. ఈ గాలివానకు ఎద్దులు నడవలేక, నిలువలేక అరుచుచూ బెదిరిపోసాగాయి. బాబావారి శిష్యుడు బాబావారితో 'ఎద్దులు అరుచుచున్నవి, తుఫాను పడుచున్నది నాకు భయంగా వున్నది' అని చెప్పుచూ బాధపడుచున్నాడు. బాబావారు వెంటనే దైవధ్యానం చేసికొనుచూ కళ్ళు మూసుకొనిరి. క్షణాల మీద వీరి ఎద్దులు బండితో పాటు తెనాలి వెళ్ళినారు. దీనిని బట్టి తన శిష్యునికి జరగబోవు ఆపదను ముందుగానే గ్రహించి తన శిష్యుడ్ని ప్రమాదమునుండి కాపాడుకొనుటకు శిష్యుని వాయువేగంతో గగన మార్గములో క్షణకాలమున తెనాలి తీసుకు వెళ్ళినారు. ఇది అంతా చూచిన శిష్యుడు నన్ను కాపాడుటకు బాబాగారు నా వెంట వచ్చినారని గ్రహించి బాబావారికి పాదాభివందనము చేసి స్నేహితులందరితో బాబాగారి అద్భుత మహిమను చాటెను.

## ఖాసిం గారు చెప్పిన లీలలు, ఫోన్ నెం: 93938 01467

1. అరండల్‌పేట 17 వ లైను జ్యోతిమహల్ దగ్గర నండూరి సుందరమ్మ, సుబ్బారావు అనే వృద్ధ దంపతులు వుండేవారు. ఒకసారి సుబ్బారావుగారికి సుస్తీ చేసి వైద్యప్రయత్నాలు విఫలమైనాయి. వైద్యులు చనిపోతాడని చెప్పారు. అప్పుడు

మస్తాన్ బాబాగారి గురించి విని ఆయన్ని దర్శించుకొంటే ఏమన్నా బ్రతికించుకోవచ్చు కదా అని గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ఒకచోట కూర్చున్న నల్లమస్తాన్ బాబా దగ్గరకు వెళ్ళింది. ఈమె ఏమి చెప్పకముందే బాబా 'అమ్మా! అంతా అయిపోయిన తర్వాత వచ్చావా? ఇంక ప్రమోజనమేమీ లేదు' అని అన్నారు. అలా అన్న రెండురోజుల తర్వాత సుబ్బారావుగారు చనిపోయారు.

2. **బాబా కంటిపుసి పీచుమిఠాయిగా మారటం:** నల్లమస్తాన్ బాబా చూడటానికి పిచ్చివాడిలాగా వున్నా గుజ్జనగుంట ప్రాంతంలో ఆయన్ని చాలా మంది దేవుడిగా కొలిచేవారు. ఇద్దరు భక్తులు నమ్మకం లేక పోయినా దేవుడేమో అన్న భయంతో నల్లమస్తాన్ బాబా దగ్గరకు వచ్చి కూర్చొని ఈయనేమిటి పిచ్చివాడా ఇతన్ని దేవుడు అంటున్నారు జనాలు అని అనుకుంటుంటే వెంబడే నల్లమస్తాన్‌బాబా వారితో 'నేను పిచ్చివాణ్ణేనయ్యా నా గురించి మీకెందుకు? వచ్చారు కదా వెళ్ళండి' అని అన్నారు. ఈ ఇద్దరు భక్తులు బాబాతో 'మేమెందుకు మిమ్మల్ని పిచ్చివాణ్ణంటాము కొంచెం ప్రసాదం పెట్టండి' అన్నారు. బాబా ఆయన కంటిపుసి వేలితో తుడిచి వారికి యిచ్చి ప్రక్కకెళ్ళి తినండి అన్నారు. వాళ్ళు కొంచెం అసహ్యంతో ప్రక్కకు వెళ్ళగానే ఆ పుసి పీచుమిఠాయిగా మారింది. అది చూచి వారొచ్చి బాబా కాళ్ళ మీద పడి ప్రసాదం తిన్నారు.

3. సత్తెనపల్లిలో 'ఫిరోజ్' అనే గురువుగారు వుండేవారు. ఈయనకి, నల్లమస్తాన్ గారి మధ్య అనుబంధం వుండేది. ఒకసారి ఫిరోజ్ గారింట్లో విందు భోజనంలో అందరూ భోజనానికి కూర్చున్న తరువాత ఒక విస్తరి ఆయన ప్రక్కన వేయించి అన్ని పదార్థాలు వడ్డించమన్నారు. ఎవరి కోసం ఈ విస్తరి అంటే నల్లమస్తాన్‌బాబా కోసమని చెప్పి, అన్ని పదార్థాలు వడ్డించాక ఆయన గురువుగార్ని తలుచుకొని అందర్నీ భోజనం చేయమన్నారు. మరి నల్లమస్తాన్‌బాబా రాలేదు కదా అంటే ఆయన వస్తాడులే అని చెప్పి భోజనం చేయమన్నారు. ఫిరోజ్‌గారు భోజనం చేస్తుంటే నల్లమస్తాన్‌బాబా విస్తర్లో వున్న ఒక్కొక్క పదార్థం మాయమయ్యాయి. భోజనం అయిన తర్వాత ఫిరోజ్‌గారు నల్లమస్తాన్‌బాబా వచ్చి భోజనం చేశారు అని చెప్పారు.

4. సంగడిగుంటలో ఉన్న ఒకతను మస్తాన్‌బాబా శరీరంతో ఉండగా దర్శించుకొని వెళ్ళుతుండేవాడు. ఒకరోజు కాశీకి వెళదామనుకొని మస్తాన్‌బాబా ఆశీస్సులకై స్వామి దగ్గరికి వచ్చి కాశీకి వెళుతున్న విషయం

చెప్పాడు. అప్పుడు బాబా "నీవు కాశీకి పోతున్నావు కదా అక్కడ ఒక స్నేహితుడు జంగాలాయన వున్నాడు. ఆయన్ని నేను అడిగానని చెప్పు" అన్నారు. అప్పుడితను స్వామీ! కాశీ అనేది పెద్దవూరుకదా పైగా మీ స్నేహితుడు జంగాలాయన ఎక్కడ ఉంటాడో మాకు ఎలా తెలుస్తుంది స్వామీ అంటే అప్పుడు బాబా "నాయనా అతను మెల్లకన్ను జంగాలాయన" అని అన్నారు. అప్పుడితను సర్లే స్వామి కన్పడితే చెప్తాలే అని అక్కడ నుండి త్వరగా బయలుదేరి తర్వాత కాశీకి వెళ్ళారు. కాశీలో రెండు మూడు రోజులుండి గుంటూరుకి బయలుదేరబోతుంటే ఇతనికి ఎదురుగా ఒకాయన వచ్చి ఎక్కడనుండి వస్తున్నావు అని అడిగితే మాది ఆంధ్ర అండి, గుంటూరు అని సమాధానం చెప్పాడు. అప్పుడు ఎదురుగా వచ్చిన వ్యక్తి అలా అయితే గుంటూరు సంగటిగుంటలో నల్లమస్తానయ్య వుంటాడు అతన్ని అడిగానని చెప్పు అన్నాడు. అప్పుడు ఇతనికి నల్లమస్తాన్ బాబా చెప్పిన మాటలు స్ఫురించి బాబా మిమ్మల్ని అడిగినట్లు చెప్పమన్న విషయం చెప్పాడు. జంగాలాయన కన్పడ్డాడు స్వామి అంటే అప్పుడు నల్లమస్తాన్‌బాబా నవ్వుతారు. ఎందుకు నవ్వుతున్నారు స్వామి అంటే అందరూ ఆయన కోసమే కాశీ వెళ్ళేది కానీ ఆయన ఎదురుగా కన్పడినా కూడా ఎవరూ కనిపెట్టలేకపోయారు. నీకు కన్పడిన జంగాలాయన ఎవరు అనుకున్నావు అని అన్నారు. అంటే తనను నమ్మి ఆశీస్సులు కోసం వచ్చినతనికి శివుడ్నే చూపించారన్నమాట.

## మస్తాన్ ఆలీ, లింగారావు పాలెం, గుంటూరు జిల్లా

**ఉప్పునీరు మంచినీరుగా మారటం:** మెరికపూడి గ్రామంలో మంచినీటి బావి లేదు. మస్తానయ్యగారు ఒకప్పుడు మెరికపూడిలోని గ్రామస్తులతో ఒక బావి త్రవ్వించారు. అక్కడంతా ఉప్పునీరు పడింది. ఒక పొగరుబోతు మస్తానయ్యగారిని తిడుతూ 'ఈ బావిలో కూడా మన ఊర్లోని అన్ని బావులలోలాగా కటిక ఉప్పు నీరే పడ్డాయి. నువ్వు ఒక పిచ్చివాడివి, ముందు నుంచే ఉప్పునీరు పడుతుందని చెప్తున్నా సరే ఊరివారందరిని కష్టపెట్టి బావి త్రవ్వించావు. ఇప్పుడు చూడు అంతా కటిక ఉప్పునీరే' అన్నాడు. మస్తానయ్యగారు కొంచెం ఇసుక తీసుకొని బావిలో వేసి 'ఇప్పుడు చూడండి' అన్నారు. క్షణం క్రితం కటిక ఉప్పునీరుగా వున్నది స్వచ్ఛమైన మంచినీరుగా మారిపోయింది. అక్కడున్న అందరూ ఆశ్చర్యపోయారు. ఇప్పటికీ ఆ బావిలోని నీరే మంచినీరుగా అందరూ వాడుతున్నారు.

**అంకంరావుగారి తల్లిగారు (గుంటూరు),ఫోన్ నెం: 80192 39379**

మా నాన్న (రత్తయ్య) గారికి 14 సం. వయస్సునుండి మస్తాన్‌బాబా తెలుసు. మా నాన్నగారు చెప్పిన మహిమలు

మస్తాన్‌బాబా తనకి తోచిన చోటికి వెళ్ళేవారు. ఎక్కడంటే అక్కడ నుంచునేవారు. ఎవరైనా షాపు యజమానులు 'పొమ్మని' అసహ్యించుకొంటే వారికి దరిద్రం పట్టుకొనేది. అలా కాక 'రా! నాయనా! కూర్చో నాయనా!' అంటే వారికి వ్యాపారం బాగా సాగేది.

మా నాన్నగారు ఏటుకూరు నుండి గుంటూరుకొచ్చి బాబాను వెతుక్కుంటూ ఆయన దగ్గరికెళితే గాలిలో చేతిని అడ్డంగా తిప్పగానే మా నాన్న నోట్లో కలకండ పెట్టినట్లుండి నోరంతా తీపిగా వుండేది. మా నాన్న తిరిగి ఏటుకూరులోని మా యింటికి వెళ్ళేవరకు కలకండ ముక్క అలానే వుండి కరిగేది కాదు.

**సమాధి చెందిన రోజు మస్తాన్‌బాబా వినుకొండలో కనపడటం**

వినుకొండ వాస్తవ్యురాలైన ఒక మహిళ సంతానం కలుగక చాలాకాలం దు:ఖించి, మస్తాన్‌వలీగారు కామితార్థాలు ప్రసాదించే కామధేనువని విని వారి పాదాలను ఆశ్రయించినది. రెండు, మూడు రోజులు వారి సన్నిధిలో వుండి సంతానం ప్రసాదించవలసిందని ప్రార్థించింది. కరుణాంత:కరుణులైన వలీగారు జాలిపడి 'ఒక మగ బిడ్డ పుడతాడు, పో!' అంటూ దీవించారు. ఆమె సంతోషంతో వినుకొండకు తిరిగి వెళ్ళిపోయింది. కొన్నాళ్ళకు గర్భం ధరించి వలీగారి ఆశీర్వాద ఫలితంగా చక్కని మగ బిడ్డను కన్నది. రెండు నెలల తర్వాత వలీగారికి కృతజ్ఞతలు చెప్పటానికై ఆమె గుంటూరు బయలుదేరింది. వినుకొండ రైల్వేస్టేషన్‌లో ఆమెకు వలీగారు కనిపించారు. ఆమె వలీగారి కాళ్ళపై పడి శిశువును కూడా వలీగారి కాళ్ళపై వేసి కృతజ్ఞతలు తెలిపింది. మస్తాన్‌వలీగారు ఆమెతో 'నీవు గుంటూరుకు పో! అక్కడ పెద్ద ఉత్సవం జరుగుతున్నది. చూసి ఆనందించు' అన్నారు. శ్రీ వారి ఆజ్ఞమేరకు ఆమె రైలెక్కి గుంటూరుకు వెళ్ళింది. రైలు దిగగానే మస్తాన్‌వలీగారు ఆనాటి ఉదయమే దేహం చాలించినట్లు, వారి శరీరాన్ని ఊరేగించి ఖననం చేస్తునట్లు దుర్వార్త విని దుఖి:స్తూ పరుగెత్తింది. తాను వినుకొండలో 2 గంటలకు పూర్వం దర్శించినది సజీవంగా ఉన్న మస్తాన్‌వలీగారినే గదా! ఇక్కడ నిర్జీవంగా చూస్తున్నది మస్తాన్‌వలీగారి శరీరాన్ని గదా! ఇదేమి చిత్రం! ఇక్కడ ఉదయం శరీరం వదిలిన వలీగారు మధ్యాహ్నం

వినుకొండ స్టేషన్‌లో తనకెట్లా దర్శనమిచ్చి పలకరించారు? ఆమె వలీగారి పార్థివ శరీరాన్ని దర్శించి తన పాలిటి దేవుడు వెళ్ళిపోయినాడని విలపించింది. సేదదీరిన తర్వాత గుంటూరు భక్తులతో తాను వినుకొండలో రెండు, మూడు గంటలకు పూర్వం మస్తాన్‌వలీగారిని చూచినట్లు, వారి ఆదేశానుసారమే గుంటూరుకు వచ్చినట్లు చెప్పింది. ఆ తర్వాత ఆమె తన ఊరుకు తిరిగి వెళుతూ వినుకొండ స్టేషన్‌లో ఆ వృద్ధుడి కోసం వెతికింది. ఉదయం చూచిన వ్యక్తి ఇప్పుడు లేడు. మరెవరైనా ఆ వృద్ధుడిని చూచినారేమోనని అక్కడ వారందరినీ అడిగింది. కానీ వారెవ్వరూ అట్టి వ్యక్తిని తామెన్నడూ చూడలేదన్నారు. అంటే గుంటూరులో శరీరం చాలించిన తర్వాత గూడా మస్తాన్‌వలీగారు తమ భక్తులకు ఇతర చోట్ల సశరీరంగా దర్శనమిచ్చారన్నమాట! ఈ తీరు మరణానంతరము దర్శనం కొన్ని దినాలదాకా జరిగిందట. షిర్డీసాయిబాబా, పాకలపాటి గురువులు, చీరాల అవధూతల చరిత్రలలోనూ ఇలాంటి సంఘటనలు ఉన్నవి.

## మస్తాన్‌బాబా 23-5-1895 నాడు మహా సమాధి చెందటం

మస్తాన్‌వలీగారు తాము 23-5-1895 నాడు దేహం చాలిస్తామని ఐదురోజులముందే, ఏకకాలంలో చుట్టుప్రక్కల గ్రామాల్లో తమ భక్తులకు చెప్పినారు. శ్రీవలీగారి శిష్యులూ, భక్తులూ గ్రామ గ్రామాల నుండి వేల సంఖ్యలో గుంటూరు చేరినారు. ఉదయం 10 గంటలప్పుడు తమ కాళ్ళు పిసుకుతున్న మదారు సాహెబ్‌ను దగ్గరకు పిలిచి వలీగారు తమ దేహం చాలించినారు. భక్తుడు శ్రీ నగరం పిచ్చయ్య స్థలంలో ఖననం చేయటానికి ఏర్పాట్లు జరుగుతుండగా ఆరోగ్యశాఖాధికారి నగరంలో సమాధి చేయకూడదని నిరోధించినారు. సాయంకాలం 4 గంటలదాకా తర్జనభర్జనలు జరిగినవి. ఎందరో భక్తులు దూర గ్రామాల నుండి వచ్చినారు. తమ గురువు, దైవము అయిన వలీగారి అంత్యక్రియలు చూచి తమ తమ గ్రామాలకు తిరిగిపోవాలి, కానీ ఆరోగ్యశాఖాధికారి పట్టుదల వలన తాము ఆ సాయంకాలం తిరిగిపోయే అవకాశం లేదు అని బాధపడుతున్నారు. ఇంతలో ఆ అధికారికి విపరీతమైన కడుపు నొప్పి వచ్చింది. గిల్ అనే తెల్లదొర కల్పించుకోవడంతో అతను తప్పు తెలుసుకొని జ్ఞానోదయమై అనుమతి ఇచ్చినాడు. కడుపునొప్పి తగ్గినది. కష్టం వస్తేనే మనిషి కళ్ళు తెరుచుకుంటాయి! వలీగారి శరీరానికి ఇస్లాం మత ప్రకారం సంస్కారాలు చేసి ఖననం చేసే ముందు ముఖ వస్త్రం తొలగించి చూస్తే ఏమాత్రం కళ తగ్గలేదు. సమాధిపై పెద్ద పరుపు బండవేసి దర్గాకట్టినారు.

శ్రీ హజరత్‌కాలే మస్తాన్ షావలియా వారు 23-5-1895 నాడు భౌతిక దేహం వీడిన తర్వాత శ్రీహరిదాసు నగరం పిచ్చన్న గారు యిచ్చిన ప్రదేశమందు

బాబాగారి భౌతిక దేహంపై దర్గా షరీఫు నిర్మించటం జరిగింది. బాబాగారి శిష్యుడు అప్పటి గుంటూరు మున్సిపాల్ ఓవర్‌సీరుగా పనిచేసిన రావి బావాజి నాయుడుగారి ఆధ్వర్యంలో బాబాగారు ఏర్పాటు చేసిన కమిటీవారు దర్గాను అభివృద్ధి చేయటం ప్రారంభించారు.

మన మధ్య భౌతిక దేహంతో నడయాడే భగవత్ స్వరూపులైన అవధూతలు భౌతిక దేహం వీడినా సృష్టి చైతన్యంలో నిలచి నిరంతరం వెంట వుండి కాపాడుతారు. వారి సమాధి దర్శనం ద్వారా, వారి వారి పుణ్య పరిపక్వాన్ని బట్టి కోరికలు, కష్టాలు తీరడం, ఉత్తమమైన మార్గంలో పయనం చేయటం కొనసాగుతుంది.

గుంటూరు నగరపాలెంలో గుంటూరు - ఒంగోలు రోడ్డుపై (ఆ ఊరికి నడిబొడ్డులో) వున్న దర్గావైపు వెళ్ళే ప్రతి వాహన చోదకులు బాబాగారిని దర్శించుకొని వెళతారు. **ఎల్లవేళలా తెరిచి ఉండే దర్గాలోని బాబాగారు హిందు, ముస్లిం సమైక్యతకు నిదర్శనంగా నిలచి భక్తులపాలిట కొంగు బంగారమై విరాజిల్లుతున్నారు.** దర్గా నిర్వాహకులు ఏర్పాటు చేసిన వసతి సదుపాయాలు దర్గాకు మరింత వన్నె తెచ్చాయి. ప్రతి సంవత్సరం ముస్లిం పంచాంగం ప్రకారం రజబ్ నెల 16వ రోజు జరిగే వలీబాబాగారి ఉరుసు ఉత్సవం చూసి తరించవలసిందే కానీ మాటలలో వర్ణించ అలవి కానిది. దాదాపు 118 సంవత్సరాల క్రితం సమాధైన బాబాగారి చెంతకు అసంఖ్యాకంగా విచ్చేస్తున్న భక్త జనకోటిని చూస్తే బాబాగారు నిత్య సత్యులనే మాట ఎంత నిజమో తెలుస్తుంది. సాయి స్వరూపులైన బాబాగారి దర్గాను దర్శించి తరిద్దాం.

# మహాసమాధి అనంతర లీలలు

**మాబుజానీగారు, ఫోన్ నెం: 98485 18132**

2007 ఉరుసు ఉత్సవానికి వారం రోజుల ముందు బాబా తానున్నప్పుడు తిరిగిన ప్రదేశంలో భౌతికంగా కనపడ్డారు. నేను ఆయన దగ్గరకు వెళదామనే సరికి ఆయన కళ్ళతో రావద్దని హెచ్చరించారు. నేను అక్కడున్న వారికి చెప్పబోతే మాట రావట్లేదు. బాబా వెళ్ళిపోయిన తర్వాత 5ని॥లకి మాట్లాడగలిగి బాబా భౌతిక దర్శనమిచ్చారని చెప్పాను.

**శాశ్వత దేవరాజ్యమన్నా, నిత్యజీవనమన్నా ఇదేగదా!**

**ఖాసింగారు, ఫోన్ నెం: 9394047126**

1. 2007 లో గుంటూరులో ఎస్.వి.నగర్‌లో వుండే సీతారావమ్మగారికి జబ్బు చేసింది. డాక్టర్లు పరీక్ష చేసి ఆమె బ్రతకదన్నారు. కాని ఆమెకు సంతాన ప్రీతి. త్వరలో చనిపోతుందనే భయం వలన భోరున ఏడుస్తూ నాకు చెప్పింది. ఎంతటి కష్టాలలో వున్న వారైనా నల్లమస్తాన్‌బాబాగారిని దర్శించుకుంటే కష్టాలు తొలగుతాయి అని మీరాసాహెబ్ గారు చెప్పిన మాట వల్ల నేను నల్లమస్తాన్‌బాబా గురించి ఆమెకు చెప్పాను. తర్వాతరోజు ఆమె బాబా సమాధి దర్శనం చేసుకొని స్వామికి చెప్పుకోవలసినవి చెప్పుకొని, మ్రొక్కుకొని వెళ్ళింది. ఊహించలేనంతగా ఆమె ఆరోగ్యం చేకూరింది. మరునాడు నల్లమస్తాన్‌బాబా సమాధి దర్శనం చేసుకొని మ్రొక్కు తీర్చుకుందామనుకుంది. కానీ ఆ రోజు రాత్రి స్వప్నంలో నల్లమస్తాన్ కనపడి 'అమ్మా! నా మ్రొక్కుదేముందులే ఎప్పుడైనా నీవు తీర్చవచ్చు, మూడు సంవత్సరముల క్రితం 5 కొబ్బరికాయలు కొడతానని శివుడికి, అమ్మవారికి, నాగేంద్రస్వామికి, గణపతికి, అయ్యప్పకి శివాలయంలో మ్రొక్కుకున్నావు. మ్రొక్కు తీర్చనందుకు వారు కోపంగా వున్నారమ్మ. ముందు ఆ 5 కొబ్బరికాయలు కొట్టమ్మా! నా మ్రొక్కు తర్వాతైనా తీర్చవచ్చు' అన్నారు. తెల్లవారి ఆమె ఆశ్చర్యపోతూ 3 సంవత్సరముల క్రితం 4/4 అరండల్‌పేటలో వుండే శివాలయంలో 5 కొబ్బరికాయలు కొడతానని మ్రొక్కుకున్న విషయం గుర్తొచ్చింది. పైగా మ్రొక్కు ఏ ఆలయంలో మ్రొక్కుకున్నది నల్లమస్తాన్ బాబా చెప్పటం అనేది మరింత ఆశ్చర్య పెట్టింది. బాబా చెప్పినట్లు శివాలయంలో మ్రొక్కుతీర్చుకొని, నల్లమస్తాన్ బాబా మ్రొక్కుకూడా తీర్చుకుంది. మస్తాన్‌బాబా సర్వజ్ఞులు, సర్వసాక్షి కాబట్టే అంత స్పష్టంగా మూడు సంవత్సరాల క్రితం మ్రొక్కుకున్న మ్రొక్కు గురించి చెప్పారు

మరియు సర్వసమర్ధుడుగా చావు నుండి రక్షించారు.

2. వెంకటేష్ బాబు, పార్వతిలకు పెళ్ళయి 15-16 సంవత్సరాలు అయినా సంతానం కల్గలేదు. చేసిన వైద్య ప్రయత్నాలు అన్నీ విఫలమైనాయి. 2005వ సం॥లో ఒకసారి సాయిబాబా సత్సంగంలో నాకు చెప్తే నల్లమస్తాన్ బాబా గురించి చెప్పాను. దంపతులిద్దరూ సమాధి దర్శనం చేసుకొని వెళ్ళారు. ఆరోజు రాత్రి పార్వతిగారికి స్వప్నంలో పొట్టిగా, నల్లగా, బిక్షగాడిలాగా కౌపీనం కట్టుకున్న అతను కన్పడి 'అమ్మా! మీరు ఉదయం స్నానం చేసి 40 రోజులు దగ్గరలో వుండే మందిరంలో ప్రదక్షిణలు చేసుకోండి, పిల్లలు పుడతారు' అని చెప్పాడు. తెల్లవారి నన్ను (ఖాసింగారు) పిలచి స్వప్న వృత్తాంతం చెప్పింది. మీరు చెప్పిన రూపాన్ని బట్టి మీకు స్వప్నంలో కనపడింది నల్లమస్తాన్ బాబా అని, ఆయన చెప్పినట్లు చేయమని చెప్పి వచ్చాను. జ్యోతి మహల్ దగ్గరలో వున్న సాయిబాబా గుడిలో 40 రోజులు ప్రదక్షిణలు చేసారు. తర్వాత పాప, బాబు పుట్టారు.

3. మేము నల్లమస్తాన్‌బాబా పేరు మీద ఒక చలివేంద్రం అమరావతి రోడ్డులో పెట్టాము. ఒకరోజు ఒకతను చలివేంద్రంలో వున్న నల్లమస్తాన్ బాబా ఫోటోను తదేకంగా చూస్తున్నాడు. మరలా అదే వ్యక్తి మూడవరోజు వచ్చి బాబా ఫోటోను చూస్తూ కళ్ళనీళ్ళు పెట్టుకుంటుంటే కారణమడిగిన మాకు అతను యిలా చెప్పాడు.

'నేను పొన్నెకల్లు దగ్గర వున్న పావెల గ్రామనివాసిని. క్రైస్తవుణ్ణి. నా బిడ్డ కడుపుతో వుండి ప్రసవానికి మధుసూదనరావుగారి హాస్పిటల్ లో చేర్పించాను. కడుపులో బిడ్డ అడ్డం తిరిగిందని, ఆపరేషన్ చేయాలని, ప్రాణాపాయం అవ్వొచ్చని డాక్టర్లు చెప్పారు. నేను మీ చలివేంద్రంలో వున్న బాబా ఫోటోను చూచి ఈయనెవరో గొప్ప మహనీయుడై వుంటాడని నా బిడ్డకు బాగుండాలని చెప్పుకొని వెళ్ళాను. ఆశ్చర్యకరంగా రెండవరోజు మామూలు ప్రసవమైంది. అందుకే ఫోటోను చూచి కళ్ళనీళ్ళు వచ్చాయి' . తరువాత మమ్మల్ని తీసుకెళ్ళి అతని బిడ్డను చూపించి, మమ్మల్నడిగి బాబా ఫోటోను తీసుకున్నాడు.

**అంకంరావుగారి తల్లిగారు (గుంటూరు), ఫోన్ నెం: 8019239379**

1. నాకు పుత్ర సంతానం యివ్వటం: నాకు చిన్నప్పుడే వివాహమైంది. మా నాన్న చెప్పటం వలన ప్రతిరోజు బాబాను స్మరిస్తూ వుండేదాన్ని. నాకు వివాహమై 10 సంవత్సరాలైనా పిల్లలు పుట్టలేదు. ఏ డాక్టర్లకు చూపించినా సంతానం లేదని చెప్పారు. జ్యోతిష్యులు పిల్లలు పుట్టరని నిర్ధారించారు. తర్వాత ఒకసారి మస్తాన్‌బాబాగారి దర్గా దగ్గర నిద్ర చేసాను. ఆరోజు రాత్రి స్వప్నంలో

బాబా ఎండు ఖర్జూరాలు యిచ్చారు. దాని అర్ధమేమిటి తాత అని అడిగితే 'మూడు సంవత్సరాల వరకు పుత్ర సంతానం లేదు. ఆ తర్వాత పిల్లలు వద్దని నీవే అనాలి అని, నీకు పుత్ర సంతానం వుంది' అని ఆశీర్వదించారు. సరిగ్గా మూడు సంవత్సరాల తర్వాత బాబా దయవలన ముగ్గురు పిల్లలు పుట్టారు.

నా రెండవ కోడలికి కూడా పెళ్ళై 7 సం. లైన పిల్లలు లేరు తర్వాత బాబా దయవలన పిల్లలు పుట్టారు. నా మరిది తనకు ఉద్యోగం వస్తే తనకు పుట్టబోయే పిల్లలకు మస్తాన్ బాబా పేరు పెట్టుకుంటానని మ్రొక్కుకున్నాడు. నా మరిదికి ఆర్.టి.సీ. లో మంచి ఉద్యోగం వచ్చింది.

నాకు 2009 సం॥ చివర్లో 3 నెలలు చాలా బాధలు (కాళ్ళుపోట్లు, నడుంనొప్పి, ఒక 5 రోజులు ఏమీ కనపడదు, తలకాయ తిరగటం, కళ్ళు తిరిగి పడిపోవటం) అనుభవించాను. మరలా తిరుగుతానని, బ్రతుకుతానని అనుకోలేదు. డాక్టర్లకి చూపిస్తే నరాల బలహీనత అని చెప్పి మందులు ఇస్తే వాడాను కానీ గుణం కన్పించలేదు. వైద్యానికి 2,000/- రూపాయల ఖర్చు అయ్యింది. విసిగిపోయి మస్తాన్‌బాబాతో 'ఎందుకు బాధలు పెడుతున్నావు, నన్ను తీసుకుపో' అని విన్నవించుకున్నాను. స్వప్నంలో బాబా నన్ను ఊరడించి తగ్గుతుందని చెప్పిన తర్వాత కొన్ని రోజులకి ఏ మందులూ లేకుండా నాకు ఆరోగ్యం ప్రసాదించారు. ఇప్పటికి 65 సంవత్సరాల వయస్సైనా నా పనులు నేను బాబా దయతో చేసుకోగలుగుతున్నాను.

**మోహన్‌గారు, ఫోన్ నెం : 93466 45016**

మా తల్లిదండ్రులు తరచూ మస్తానయ్యగారి సమాధిని దర్శిస్తుండేవారు. మా తండ్రిగారు స్వర్గస్తులైన తరువాత కూడా మా అమ్మ ప్రతిరోజు మస్తానయ్య సమాధిని దర్శిస్తుండేది. ఒకరోజు రోడ్డు దాటేటప్పుడు ఎదురెదురుగా వచ్చే ఆర్.టి.సి. బస్సు, ఆటోల నుండి ఎలా తప్పించుకోవాలో తెలియక స్పృహ తప్పి పడిపోయింది. ఆస్పత్రికి తీసుకువెళ్తే డాక్టర్లు చూసి మెదడుకి పెద్ద దెబ్బ తగిలింది ఆమె బ్రతకదు మీ బంధువులను పిలిపించుకోండి అని చెప్పి ట్రీట్‌మెంట్ ఏమీ ప్రారంభించలేదు. వెంటనే నేను మస్తానయ్య సమాధి దర్శనం చేసుకొని 'స్వామీ, అమ్మే మాకు పెద్ద దిక్కు, నీవే కాపాడాలి' అని చెప్పుకొని మరలా ఆస్పత్రికి వెళ్ళాను. అప్పుడు ఆరోగ్య మంత్రిగా ఉన్న అరుణ గారికి ఈ విషయం తెలిసి, మాకున్న పరిచయం వలన డాక్టర్లను ట్రీట్‌మెంట్ ప్రారంభించమంది. డాక్టర్లు వెంబడే వేడినీళ్ళతో శుభ్రంగా కడిగి

చికిత్స ప్రారంభించి 48 గంటలు పర్యవేక్షణలో వుంచారు. నేను మస్తానయ్యను ప్రార్థిస్తూనే వున్నాను. చాలా చిత్రంగా వారం రోజులలోపు మా అమ్మ పూర్తిగా కోలుకుంది. ఇప్పుడు ప్రతిరోజూ మస్తానయ్యగారి సేవ చేసుకుంటోంది. చచ్చిపోతుందని డాక్టర్లు నిర్ధారించిన మా అమ్మ వారం రోజులలోపు పూర్తిగా కోలుకోవటం మస్తానయ్య గారి కృపేనని నా విశ్వాసం.

మస్తానయ్య దర్గాను ప్రతిరోజూ ఉదయం దర్శనం చేసుకొని నెయ్యి వేసిన రెండు యిడ్లీలు మస్తానయ్యకు నైవేద్యం పెట్టిన తర్వాత నా హెూటల్ వ్యాపారం ప్రారంభిస్తాను. బాబా దయ వలన రాత్రికల్లా ఏ పదార్థమూ మిగలదు.

**భవానీ గారు, ఫోన్ నెం: 99895 92319**

నేను 2009 సం॥లో నల్లమస్తాన్‌బాబా ఉరుసు ఉత్సవంలో పాల్గొనలేకపోయాను. ఫిబ్రవరి 2010లో ఒకరోజు రాత్రి స్వప్నంలో 'మస్తాన్‌బాబా ఫొటో కనపడి ఉరుసు ఉత్సవం చూడు' అన్నారు. తెల్లవారి నిద్రలేచి నా స్నేహితురాలితో కలిసి నల్లమస్తాన్ దర్గాకి వెళితే ఎంతో ప్రశాంతత అనుభవమైంది. ఆ రోజు సాయంత్రం ఒక టి.వి. ఛానల్‌లో నల్లమస్తాన్‌బాబా ఉరుసు ఉత్సవం వీడియో చూపించారు. అది చూసిన తర్వాత క్రిందటి రోజు రాత్రి వచ్చిన స్వప్నం స్ఫురించి నేను క్రిందటి సంవత్సరం ఉరుసు ఉత్సవంలో పాల్గొనలేనందుకు బాబా ఇలా ఉత్సవాన్ని చూపించారు కదా అని చాలా ఆశ్చర్యపోయాను.

**ఖాసిం గారు, ఫోన్ నెం: 93938 01467**

గత 15-20 సం॥ నుండి మస్తాన్‌బాబాగారి సేవ చేసుకుంటున్నాను. మొట్టమొదట్లో నేను త్రాగుతూ, తిరుగుతూ, గొడవల్లోకి వెళుతూండేవాడ్ని. నల్లమస్తాన్‌బాబా మీద ఏమాత్రమూ నమ్మకము లేకపోయినా ఉరుసు ఉత్సవమప్పుడు రేకా శ్రీనివాసరావు గారి ప్రోద్బలముతో స్నేహితులతో కలిసి పోస్టర్లు అంటించేవాడ్ని. క్రమంగా గొడవలు, తిరగటం తగ్గింది. బాబా గారి దయవలన పెళ్ళయింది. కానీ పెళ్ళైన 2 సం॥ వరకు పిల్లలు లేరు. నాకంటే ముందర నా అన్నయ్య, తమ్ముడికి పెళ్ళయినా పిల్లలు పుట్టలేదు. ఒకరోజు బాబాతో 'బాబా! నాకు పిల్లవాడు పుడితే మందు త్రాగటం వదిలేస్తాను' అని చెప్పుకున్నాను. నాకు మగపిల్లవాడు పుట్టాడు. ఆ ఆనందంలో పిల్లవాడు పుట్టిన 19వ రోజున స్నేహితులతో కలిసి బార్‌కెళ్ళి మందు త్రాగాను. తర్వాతరోజు వినుకొండ ప్రక్క గ్రామంలో వున్న నా

అత్తవారింటికి వెళ్ళాను. నేను వెళ్ళినప్పటి నుండి పిల్లవాడు ఏడవటం మొదలుపెట్టాడు. ఆ రోజు రాత్రికల్లా పిల్లవాడి వీపు మీద కందిపోయినట్లు ఎర్రగా మారింది. డాక్టర్లకి అంతుబట్టలేదు. వెంటనే స్నేహితుల దగ్గర డబ్బులు తీసుకుని గుంటూరుకి కారులో వచ్చి కన్నెకల ఆస్పత్రిలో చేర్పిస్తే పిల్లవాడికి ఊపిరి నిదానంగా ఆడుతోంది, ఇప్పుడు ఏమీ చెప్పలేము, 48 గంటలు చూడాలి అని డాక్టర్లు చెప్పారు. ఆ రోజు రాత్రి కలలో నల్లమస్తాన్‌బాబా కనపడి 'మందు త్రాగనని చెప్పి ఎందుకు త్రాగావు, తప్పు కదా' అని మందలించారు. వెంటనే నిద్రలేచి తలనిండా స్నానం చేసి నల్లమస్తాన్‌దర్గాకి వెళ్ళి క్షమాపణలు చెప్పుకొని ఇంక ఎప్పుడూ త్రాగనని ప్రమాణం చేసి ఆస్పత్రికి వెళ్ళేసరికి పిల్లవాడు పూర్తిగా కోలుకున్నాడు. మాట యిచ్చి తప్పినందుకు మంచి గుణపాఠం నేర్పారు మస్తాన్‌బాబా.

మొదట్లో ముఠాపనులు, వడ్రంగి పనులు చేసే నేను ఈరోజు 8 ఆటోలకు ఓనర్‌ని. నాకిలా జీవనోపాధి, సంతానం యిచ్చారు మస్తాన్‌బాబా. **తెలిసి చేసినా, తెలియక చేసినా సద్గురుసేవ భుక్తిముక్తి ప్రదాయకము!!**

**మాబుగారు, ఫోన్ నెం : 92489 57074**

1. నాకు పెళ్ళయి రెండేండ్లు అయినా పిల్లలు లేరు. నా భార్యకి మెదడు ఆపరేషన్ జరిగింది. పైగా ఉబ్బసం, పైల్స్ వల్ల రాత్రిపూట నిద్రపట్టేది కాదు. చాలా మందులు వాడింది. ఎప్పుడూ నీరసంగా వుండేది. ఆమె పరిస్థితిచూచి ఆమెకు పిల్లలు పుట్టరని డాక్టర్లు చెప్పారు. నాతో నా భార్య పిల్లలు యివ్వమని నల్లమస్తాన్ బాబాకి చెప్పమంది. నేను వెంటనే 'నీ పరిస్థితిని బట్టి పిల్లల్నివ్వాలంటే మస్తాన్‌బాబా కూడా వెనుకా ముందు ఆలోచించాల్సి వస్తుంది' అన్నాను. కానీ ఆమె మనసులో బాబాకు చెప్పుకొని రోజూ ఇంట్లో అగరవత్తులు పెట్టేది. చాలా ఆశ్చర్యకరంగా ఆమె గర్భం ధరించింది. నొప్పులొస్తే ప్రసవానికి ఆపరేషన్ చేయాల్సి వస్తుందేమో, ఆమె తట్టుకోలేదని బాబాను ప్రార్థించి విభూతి పెట్టాను. చాలా తక్కువ సమయంలో ఆపరేషన్ జరిగి ఆడపిల్లను ప్రసవించింది. అంతకుముందు మరో యిద్దరికి ఆపరేషన్ చేస్తే వాళ్ళు లేచి కూర్చొని మాట్లాడడానికి 5 రోజులు పడితే నా భార్య రెండవరోజే లేచి కూర్చొని మాట్లాడగలిగింది. నా భార్యను చూచి ఈమెకు యింత శక్తి ఎలా వచ్చిందా అని డాక్టర్లు ఆశ్చర్యపోయారు. ఇదంతా మస్తాన్‌బాబా దయేనని నమ్ముతున్నాను.

2. నా స్నేహితుడి బంధువుల పిల్లవాడు 10వ తరగతి పరీక్షలు వ్రాశాక తప్పుతానేమోనని భయపడుతుంటుంటే నల్లమస్తాన్‌బాబా దగ్గరికి

తీసుకువెళ్ళాము. పాసైతే మరలా దర్శించుకుంటానని మ్రొక్కుకున్నాడు. పరీక్షల్లో పాసైన తర్వాత స్వామి దర్శనానికి రాలేదు. మొదటిరోజు కాలేజీకి వెళ్ళివచ్చాక ఇంట్లో క్రిందపడ్డాడు. మన స్థితిలో లేడు. డాక్టర్లకు ఎందువలన అలా అయ్యిందో తెలియలేదు. రెండవరోజు నల్లమస్తాన్‌దర్గా దగ్గరకు తీసుకువచ్చాక మందులు లేకుండా స్వస్థుడయ్యాడు. మ్రొక్కు తీర్చకపోయేసరికి బాబా గుణపాఠం నేర్పారు.

**ఫిరోజ్‌గారు, ఫోన్ నెం: 99493 99064**

నేను గత 27సం॥ల నుండి బాబాను సేవిస్తున్నాను. 1983లో నలుగురు స్నేహితులతో కలిసి తెల్లవారుఝామున 3గం॥లకి నల్లమస్తాన్‌దర్గా రోడ్డులో వెళుతున్నాము. ఒక ఇద్దరు స్నేహితులు నిదానంగా నడవటం వలన ఆ ఇద్దరూ వెనుకబడ్డారు. నాతో వున్న ఇద్దరు స్నేహితులు మస్తాన్‌బాబా దర్శనం చేసుకొని ప్రసాదం పెట్టారు. అది తిని జిన్నాటవర్స్ దాకా నడిచాము. ఆక్కడ పోలీసులు అడ్డగించి అరగంటసేపు ఎక్కడనుండి వస్తున్నారు, ఎందుకు నడుస్తున్నారు అనే ప్రశ్నలు వేసారు. మేము సమాధానాలు చెప్తే 30ని॥ తర్వాత వదిలేశారు. అదే స్థానానికి వెనుకాల నడుస్తున్న ఇద్దరు స్నేహితులు 10ని॥ ల తర్వాత వచ్చారు. పోలీసులు మమ్మల్ని వేసిన ప్రశ్నలే వేస్తే వాళ్ళిద్దరూ ఇంతకుముందు మేము చెప్పిన సమాధానాలే చెప్పారు. కానీ వాళ్ళని పోలీసులు లాకప్‌లో ఒకరోజు పెట్టారు. నాకు ఆ సంఘటనతో నల్లమస్తాన్‌బాబాగారి దర్శనం యొక్క గొప్పతనం అర్థమైంది. అప్పటినుండి నేను మస్తాన్‌బాబాగారి దర్శనం చేసుకుంటూ, ఏ పని చెయ్యాలన్నా బాబాకు చెప్పుకుని చేస్తాను. సంతోషమైనా, దు:ఖమైనా బాబాకు చెప్పుకుంటూ ఉంటాను.

మా నాన్నగారు చనిపోయి 30సం॥ అయింది. 30సం॥ల తర్వాత రెవెన్యూ ఆఫీసర్ పిలిచి మా నాన్నగారు 30సం॥ల క్రితం ఒక స్కీమ్‌లో తీసుకున్న ఫ్లాట్‌ను నాకు ఇచ్చారు. దాని విలువ యిప్పుడు 15 లక్షలు. ఇలా 30 సం॥ల తర్వాత నాకు స్థలం ఇచ్చేలా చేసింది బాబాకృప కాకపోతే మరేముంటుంది?

**ముజావర్ మస్తాన్ వలీ**

1. 1992 సం॥లో నా బిడ్డ వివాహానికై కావల్సిన డబ్బును ఒక పెద్దాయన ఇస్తానంటే పెళ్ళి నిశ్చయించుకున్నాము. కొన్ని కారణాల వల్ల వివాహానికి కావల్సిన రెండు లక్షల రూపాయలు ఆ పెద్దాయన ఇవ్వలేకపోయాడు.

నేను బాధతో నల్లమస్తాన్‌బాబా సమాధి దగ్గర కళ్ళు మూసి నా గోడును చెప్పుకుని, రక్షించమని చెప్పాను. కళ్ళుమూసుకొన్న నాకు బాబా రూపంలాగా కన్పించి ఇంట్లో డబ్బులిచ్చి వచ్చాను అని అన్నారు. కొంతసేపటికి మా అబ్బాయి వచ్చి ఎవరో ఒకతను 2 లక్షల రూపాయలు ఇంట్లో యిచ్చాడు, పేరు అడిగినా చెప్పలేదు అని చెప్పాడు. ఇంటికెళ్ళేసరికి డబ్బులున్నాయి. వివాహం వేడుకగా చేసాము. 18 సంవత్సరాలైనది ఇప్పటికీ ఇచ్చినతను రాలేదు, డబ్బు తీసుకోలేదు. ఇది బాబా దివ్య సహాయం కాక మరేమిటి? ఆర్తితో పిలిచిన వెంటనే ఏదీ అవసరమో అది జరిపించారు.

2. నేను ఇక్కడ 15 సం॥ల నుంచే ముజావర్‌గా వున్నాను. అంతకు ముందు ఆయిల్ షాపులో పని చేశాను. స్వామివారు కలలో కనిపించి రమ్మంటే ఇక్కడకు వచ్చేశాను. రెండు సంవత్సరాల క్రితం తలలో అలర్జీ వచ్చింది. చీము పట్టింది. అది కళ్ళలో కూడా వ్యాపించి కళ్ళు కనిపించకుండా పోయాయి. ధర్మకర్త రాముగారు పెద్ద డాక్టరు దగ్గర చూపించుకోమని చెప్పారు. 'నాకెందుకు భాయి డాక్టర్! నేను స్వామినే నమ్ముకున్నాను. నాకు ఏమి చేసినా స్వామిదే భారం' అని చెప్పాను. స్వంతంగా మందులు వేసుకుంటూ ఒక సంవత్సరంపాటు అలాగే బాధ పడ్డాను. చచ్చిపోతానేమో అని అనుకున్నాను. కాని ఎలా వచ్చిన అలర్జీ అలాగేపోయి ఇప్పుడు సంతోషంగా వున్నాను. నన్ను స్వామి బ్రతికించారు. ఇప్పుడు రాత్రి పూట పని చేస్తున్నాను.

**మురళి గారు, ఫోన్ నెం: 92925 09234**

1. మా తాతల నుండి మా ఇంట్లో నల్లమస్తాన్‌బాబాను కొలుస్తున్నాము. నేను మొదట్లో రోజువారి కూలీకి (150రూ॥) వెళ్ళేవాణ్ణి. ఒకసారి నా దగ్గర ఏమీ డబ్బులేకపోయినప్పుడు మస్తాన్‌బాబాను కారు కొనిపెట్టమని కోరుకున్నాను. నాపైసా ఏదీ వేయకుండానే నాకు కారు కొనిచ్చారు. నాకిప్పుడు రోజుకి 1,000/-రూ. బాడుగ వస్తోంది. ఆర్థిక యిబ్బంది లేకుండా బాబా చేసారు.

2. మా యింటి మీద 2 లక్షల అప్పు వుంది. అప్పిచ్చిన అతను ఎక్కువ వడ్డీలు అడుగుతుంటే కోర్టుకు వెళ్ళాము. అప్పు తీర్చలేమనుకుంటే బాబా దయ వలన కోర్టుకేసు తీరి ఈనాటికి అప్పు తీర్చగలిగాము.

3. ప్రతి సంవత్సరం ఉరుసుకి 15-20 రోజులు కుల, మత భేదం లేకుండా పాంప్లేట్లు, పోస్టర్లు అతికించడానికి కుర్రవాళ్ళందరమూ కలసి అమరావతి, బాపట్ల, సాగర్, ఒంగోలు దాకా వెళ్ళి రాత్రింబవళ్ళు పని

చేస్తాము. చాలా చిత్రంగా ఉరుసు సమయానికి నా డ్రైవర్ ఉద్యోగం పోతుంది. ఏ బాదరబందీ లేకుండా ఉరుసు ఉత్సవంలో పాలు పంచుకుంటాను. ఏదైనా కారణం వలన ఉరుసు ఉత్సవంలో పాల్గొనలేకపోతే మనసులో చాలా గిలిగావుండి ఉత్సవంలో పాల్గొనేటట్లు చేస్తుంది. ఉరుసు అయిన తర్వాత ఎవరో ఒకళ్ళు పిలిచి ఉద్యోగం ఇస్తారు. బాబా పిలిపించి పని చేయించుకున్నట్లు అన్పిస్తుంది.

4. ఒకరోజు రాత్రి కలలో బాబా తలమీద గుడ్డ ధరించినట్లు అనిపించింది. తెల్లవారి లేచి బాబాకోసం ఏదైనా చేయాలని ఆకుపచ్చరంగు గుడ్డ కట్టుకొని 41 రోజులు బాబాకి దీక్షలాగా చేద్దామని ప్రారంభించాను. మొదటిరోజు రాత్రి కలలో కనకదుర్గ గుడి దగ్గర అందమైన ఒక స్త్రీని చూచి కామప్రేరితుడనై ఆమె వద్దకు వెళ్ళేసరికి ఏంట్రా! అని మగగొంతు వినపడింది. వెంబడే ఆడమ్మాయి గొంతు మగ గొంతులాగా వుండే సరికి భయమేసి వెళ్ళిపోయాను. వెంటనే మెలకువ వచ్చింది. కామప్రేరితుడనైన నన్ను స్వప్నంలో తప్పు చేయనివ్వకుండా మస్తాన్ బాబా చేసారు.

**బ్రహ్మం గారు, ఫోన్ నెం: 94939 21710**

నా భార్యకి కొన్ని సంవత్సరాల క్రితం మానసిక రుగ్మత వల్ల (ఇల్లు, గిన్నెలు) కడిగిందే కడిగేది, తుడిచిందే తుడిచేది. రోజుకి రెండు, మూడు డ్రమ్ముల నీళ్ళు పారబోసేది. అప్పటి ఆర్థిక యిబ్బంది వలన డాక్టర్లకు చూపించలేకపోయాను. వారానికి ఒకటి రెండు సార్లు బాబా దర్శనానికి వెళ్ళి ప్రదక్షిణలు చేసి ఎక్కువసేపు మస్తాన్ బాబా సన్నిధిలో వుండేవాణ్ణి. అక్కడే ఏదో ఒక పనిలో నిమగ్నమయ్యేవాణ్ణి. కొద్ది నెలల్లోనే మా ఆవిడకున్న మానసిక రుగ్మత ఏ మందులూ లేకుండా పోయింది. నా ఆర్థిక పరిస్థితి మెరుగైంది. ఇదంతా మస్తాన్ బాబా దయ అని తలుస్తాను.

ఒకసారి మైదుకూరు నుండి కడపకి పనిమీద జీపులో వెళుతుంటే యాక్సిడెంట్ జరిగి నేను తప్ప జీపులో వుండే డ్రైవర్, నా ప్రక్కన కూర్చున్న డిస్ట్రిబ్యూటర్ అక్కడకక్కడే మరణించారు. నాకు గీరుకుపోవడం తప్ప ఏ మాత్రం దెబ్బలు తగలలేదు. నాకు ప్రమాదం తప్పినది మస్తాన్ బాబా దయ వలనే అని నమ్ముతున్నాను. గత 8,9 సం. నుండి బాబా సమాధిని దర్శిస్తున్నాను.

## వెంకటరమణ, పూలకొట్ల బజార్, ఫోన్ నెం: 90302 31567

1. మాది ఉమ్మడి కుటుంబం, పచారి వ్యాపారం చేసుకుంటుండేవాళ్ళం. 2006సం॥లో ఒక అమ్మాయిని ఇష్టపడి పెళ్ళి చేసుకున్నాను. మా యింట్లోవాళ్ళు గాని, అమ్మాయి తరపున వాళ్ళుగాని మమ్మల్ని ఆశీర్వదించలేదు. నా దగ్గర డబ్బులు లేవు, ఎవరి సహాయం లేకపోయేసరికి ఎన్నో కష్టాలు పడ్డాను. డబ్బు విలువ తెలిసి వచ్చింది. ఒక సంవత్సరంపాటు ఖాళీగా వున్నాను. నా భార్య సలహాపై ఇష్టం లేకపోయినా నల్లమస్తాన్ బాబా దర్గా దర్శనం చేసుకొని ఏడుస్తూ నేను కష్టపడతానని, నా అర్థిక యిబ్బందులు తొలగించమని, 11 రోజుల పాటు దర్శనం చేసుకుంటానని చెప్పుకున్నాను. ఒక శుక్రవారం నాడు దర్గాలో నిద్ర చేశాను. ఆరోజు రాత్రి స్వప్నంలో ఒక వ్యక్తి నా దగ్గరకు వచ్చి కూర్చొని 'నీవు అధైర్య పడవద్దు. కష్టపడు, నీ వెనక్కి తిరిగి చూడకు, నీ వెనకాల నేనున్నాను' అని చెప్పారు. తర్వాత రోజు ఎంతో ధైర్యంగా వున్నాను. అప్పటిదాకా బాబామీద నమ్మకం లేకుండా దర్శనం చేసుకుంటున్న నాకు రాత్రి స్వప్న సందేశంతో ధైర్యం వచ్చింది. అప్పటినుండి ప్రతిరోజు బాబా దర్శనం చేసుకుంటున్నాను. కొన్ని నెలలకు నా తల్లితండ్రులు కలగచేసుకొని మేము ఉమ్మడిగా చేసుకొనే పచారిషాపును నాకు యిప్పించారు. ఉమ్మడిగా వున్నప్పుడు జరిగిన అవకతవకల వలన 5 లక్షల అప్పు కూడా నామీదకు నెట్టారు నా అన్నదమ్ములు. అప్పుడు 1.5 లక్షలతో వ్యాపారం ప్రారంభించాను. ఒక సంవత్సరం లోపల వ్యాపారం కుదుటపడి, అప్పులు కూడా తీర్చాను. ఇప్పుడు సంవత్సరానికి 25 నుండి 30 లక్షల రూపాయల సరుకు అమ్మడం జరుగుతోంది. ఇదంతా బాబా దయ అని నమ్ముతున్నాను.

2. మాకు మొదట పాప కావాలని 5-6 నెలలు, నెలకు ఒకసారి దర్గా దగ్గర నిద్రచేశాము. మస్తాన్ బాబా దయ వలన పాప పుట్టింది. తర్వాత అలాగే కోరినట్లే బాబు కూడా పుట్టాడు.

3. ఒకసారి ప్రక్క రాష్ట్రం నుండి కంపెనీ సరుకు వచ్చి 'ఈనాడు' కార్యాలయం ముందర ఆగింది. ఏదో పొరపాటు వలన నా రసీదులోని నెంబరు తప్పు పడింది. సరైన బిల్లు లేనందున ఆ సరుకు నాకు యివ్వనంటారు. ఒకవేళ యిచ్చినా కమర్షియల్ టాక్స్ ఆఫీసులో చెప్తే వాళ్ళు ట్యాక్స్ వసూలు చేస్తారని చెప్పి నన్ను భయపెట్టారు. ఆ రోజు వాళ్ళకి 25,000 రూపాయలు ఇచ్చి సరుకు తెచ్చుకున్నాను. తర్వాత

ఆలోచిస్తే కంపెనీకి ఫోను చేసుంటే వెయ్యి, రెండు వేలతో నా సరుకు నాకు వచ్చేది. నా బుద్ధి ఇలా పనిచేయటానికి కారణం ఆ రోజు యింట్లో కొన్ని కారణాల వలన బాబా దర్శనానికి వెళ్ళలేదు. అంతటితో నా తప్పు తెలుసుకొని బాబా దగ్గరకి వెళ్ళకుండా ఏ పనీ చేయకూడదనుకొన్నాను.

4. నా ముత్తాతల నుండి ఏ పని మొదలు పెట్టినా (కొత్త వస్తువులు తెప్పించినా, దస్త్రం పెట్టడమైనా) మా యిలవేల్పు ఆంజనేయస్వామికి పూజ చేస్తాము. కాని నేను మాత్రం దర్గాలో బాబా దగ్గర పెట్టిన తర్వాతే ఆంజనేయస్వామికి పూజ చేస్తాను. ఏ యిబ్బందిలేకుండా నడిపిస్తున్నాడు నల్లమస్తాన్ బాబా. సద్గురువు సకల దేవతా స్వరూపము కదా!

నేను ఏ పని మొదలుపెట్టాలన్నా బాబా దగ్గర చీట్లు పెట్టి బాబాగారి ఆజ్ఞప్రకారం నడుచుకుంటాను. దర్గాకి రాని రోజు మనస్సులో చాలా గిలిగా, ఏదో కోల్పోయినట్లు వుంటుంది - అన్నం తినకపోతే నీరసం వచ్చినట్లు. ఎవరికైనా అనుకున్నవి కాకపోతే నా దగ్గరకు రమ్మనండి, నేను వారి గూర్చి మస్తాన్ బాబాను అడుగుతానని మస్తాన్‌బాబా మీద విశ్వాసం తెలియచేస్తున్నారు వెంకటరమణ గారు.

## శ్రీమతి మున్నిగారు, ఫోన్ నెం: 99899 62368

1. మాది గుంటూరుజిల్లా, యడ్లపాడు మండల గ్రామం. నాకు 14 సం. వయస్సున్నప్పుడు కొండవీడు గ్రామస్తులైన ఖాదర్‌వలీ అనే ఆయనతో వివాహం నిశ్చయమైంది. మా పెద్దమ్మవాళ్ళు మా అమ్మని వాళ్ళకేమి ఆస్థిలేదు, ఎందువలన అక్కడిస్తున్నారని వివాహం చేయవద్దని గొడవ పెట్టుకున్నారు. అలాంటి సమయంలో మా అమ్మ ఏడుస్తుంటే ఒకరోజు బాబా కలలో కన్పడి 'నీవు నడుస్తున్న దారి మంచిగా వున్నది నడువు, ఆ అబ్బాయి మంచివాడు, బుద్ధిమంతుడు, నీ కూతురేమీ నష్టపోదు, ఎవరేమి చెప్పినా ఆ సంబంధం వదులుకోకు' అని చెప్పారు. మా అమ్మ అలానే చేసింది. వివాహమైన సంవత్సరానికి గర్భవతినైనాను. 8నెలలకు బిడ్డ గర్భంలోనే చనిపోయాడు. ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. చిలకలూరిపేట హాస్పిటల్‌లో చేర్పించాక మా అమ్మ 'నా కూతురు బాగుంటే దర్గాకు తీసుకు వచ్చి నిద్ర చేయిస్తాన'ని చెప్పుకుంది. నాకు ఆపరేషన్ అయిన తర్వాత 21 రోజులు కోమాలో వుండి, 21 వ రోజు తర్వాత స్పృహ వచ్చింది. ఆపరేషన్ అయిన తర్వాత డాక్టర్లు 'ఈ అమ్మాయి గర్భసంచి బలహీనంగా వుంది. మరలా గర్భవతి అయితే బిడ్డ పెరగటం కష్టం' అని చెప్పారు. మా అమ్మ మా అత్తగారినడిగి నన్ను

దర్గాకు తీసుకువచ్చింది. అదే నేను మొదటిసారి దర్గాకు రావటం. మళ్ళీ నీకు బాబు పుడితే ఆయన పేరు పెట్టుకుంటానని బాబాకు మ్రొక్కుకో అని మా అమ్మ చెప్పినట్లు బాబాకు మ్రొక్కుకున్నాను. అప్పుడు కొల్లూరుకి బదిలీ అయితే అక్కడ వుంటున్నాము.

రెండవసారి గర్భవతి అయిన తర్వాత ప్రతిరోజు విపరీతమైన కడుపు నొప్పి వచ్చేది. ఎందువలన యిలా అవుతోందని డాక్టర్ల దగ్గరకు వెళితే వారు ఇంతకు ముందు అబార్షన్ జరిగినప్పటి రిపోర్టులు చూసి 9 నెలలు వచ్చేదాకా గ్యారంటీ యివ్వలేమమ్మా అని చెప్పారు. అప్పుడు దిగులు పడి బాబాతో నాకు బిడ్డ నివ్వు బాబా, నేను జీవితాంతం దీపారాధన చేసుకుంటాను అని మ్రొక్కుకున్నాను.

రోజూ కలలో బిడ్డ పుడతాడని ఒకసారి, బిడ్డ పుట్టడని ఒకసారి కలలు వస్తుండేవి. ఒకరోజు స్వప్నంలో నేను తోటలో బెండకాయలు కోస్తున్నాను. బైక్ మీద దొంగలు తరిమి తరిమి కొడుతున్నారు. అప్పుడు నేను ఏడుస్తుంటే మస్తాన్‌బాబా కావడి వేసుకొని వచ్చి 'ఏంటీ? ఎందుకు నీవు బాధ పడుతున్నావు, నేనుండగా నువ్వెందుకు అంత ఏడుస్తావు, రా ఇంటి దగ్గర దింపుతాను అంటూ నీకేమికాదు. నీకు పిల్లవాడు పుడతాడు నా పేరు పెట్టుకో' అని నన్ను కావడిలో కూర్చోపెట్టుకొని ఇంటి దగ్గర దింపారు. స్వప్నం అయిపోయింది. కళ్ళు తెరచి చూస్తే ఎవరూ లేరు. తర్వాత నాకు మొదట పిల్లవాడు పుట్టాడు అతనికి మస్తాన్‌వలీ అని పేరు పెట్టాము. రెండవ పిల్లవాడికి మస్తాన్ షరీఫ్ అని పేరు పెట్టాము.

2. బాబాకు మ్రొక్కుకున్న తర్వాత మా ఆయనకి హెడ్ కానిస్టేబుల్ ప్రమోషన్, తర్వాత ఎస్.ఐ. గా ప్రమోషన్ వచ్చింది. మా అబ్బాయిని ఎమ్.టెక్. చదివించాలని మా ఆయన కోరిక. మొదటిసారి 'గేటు' ఎంట్రన్సు పరీక్ష వ్రాస్తే రాలేదు. రెండవసారి చదవమంటే పిల్లవాడికి యిష్టంగా లేదు. మా ఆయన పిల్లవాడు ఎమ్.టెక్. చదవాలని పట్టుపట్టారు. ఈ విషయంతో బాధ పడుతూ బాబా ముందర కూర్చొని విన్నవించుకొని పడుకొన్నాను. బాబా ఒకాయన రూపంలో కన్పడి 'ఏమిటి బాధపడతావు, పిల్లవాడు కోరుకున్నదే అవుతుంది. బాధ పడకు' అన్నారు. తెల్లవారి పిల్లవాడ్ని అడిగితే అమెరికాలో ఎమ్.ఎస్. చేద్దామని వుంది అన్నాడు. అలాగే దానిని చదివాడు. ఇప్పుడు 2010 లో ఉద్యోగం వచ్చింది.

## బాలమ్మగారు, ఫోన్ నెం: 0863-2219 369

1986లో సాయిలీలామృతం పారాయణ చేసినప్పటి నుండి నాకు అవధూతలైన సేలం మాయి అమ్మ, రామిరెడ్డి తాత మరియు ఆచార్య ఎక్కిరాల భరద్వాజ మాష్టార్ గారి దర్శన భాగ్యం కలిగింది. నిత్య సత్సంగాలు గుంటూరు ఎ.టి. అగ్రహారం ఆంజనేయ స్వామి గుడిలో చేసుకొనే భాగ్యం కలిగింది. 1990-91 లో మీరాసాహెబ్ (చీరాల) గారు చెప్పినదాన్ని బట్టి నల్లమస్తాన్ గారు గొప్ప మహనీయులని, ఆయన సమాధి దగ్గర ప్రదక్షిణలు చేసుకుంటే మంచిదని తెలిసి అప్పుడప్పుడు ప్రదక్షిణలు చేసుకోవటం జరిగేది.

2006లో నల్లమస్తాన్‌గారి దర్గా పునర్నిర్మాణం జరిగేటప్పుడు మీరాసాహెబ్ గారు చెప్పడం వల్ల అప్పటినుండి దర్గా దగ్గర నిత్య సత్సంగాలు (భరద్వాజ మాష్టారిగారి రచనలు) చేస్తున్నాము. ప్రారంభించిన తరువాత ఎవరికీ చెప్పలేని కుటుంబ సమస్యల (తెలిసిన వాళ్ళు ఇల్లు కట్టుకుంటామంటే ఇచ్చిన డబ్బులు తిరిగి రాలేదు, పిల్లకి పెళ్ళయి 5 సం॥లైనా సంతానం కలగలేదు, చేతికి అంది వచ్చిన పిల్లవాడు ఇంటినుండి పారిపోయాడు మొ॥) వలన మనస్సు కలత చెందింది. ఎందుకు నన్ను సత్సంగాలు చేయమన్నారో, ఏమిటో ఇదంతా అని వాపోయాను. ఆరోజు రాత్రి స్వప్నంలో 'ధర్మకర్త గారి భార్య నాతో ఒకాయన్ని చూపిస్తూ అమ్మా మన బాబాగారు వచ్చారు అనగానే నల్లమస్తాన్‌గారు వచ్చారని స్ఫురణ వచ్చి నమస్కారం చేస్తుంటే మస్తాన్ బాబాగారు నాతో 'నీ సంగతంతా నాకు ఎరుకే. జాప్యం అయినది. చేసేదంతా నేనే' అని చెప్పి ఏ ఆధారం లేకుండా పైకి ఎగిరారు.

ఈ స్వప్నదర్శనం తర్వాత నుండి కుటుంబ సమస్యలు పరిష్కరించబడ్డాయి. గుంటూరులో స్థలం కూడా కొనుక్కోలేని మేము ఒక అపార్టుమెంట్ కొనుక్కోవటము, నా పిల్లకు పెళ్ళై 5 సం. లైనా సంతానం లేని ఆమెకు బిడ్డలు పుట్టడం, మా అబ్బాయి ఇంటికి తిరిగి రావటం, అతనికి ఆరోగ్యశ్రీలో ఉద్యోగం రావటం, పెళ్ళవటం, పిల్లలు పుట్టటం మొదలైనవన్నీ బాబా దయవలన జరిగాయి.

శిరిడీ సాయి చరిత్ర, మిగిలిన మహనీయుల చరిత్ర పారాయణ చేస్తుంటే మస్తాన్‌బాబా కనపడి చేసేదంతా నేనే అని చెప్పటాన్ని బట్టి రూపాలు వేరైనా సద్గురువు ఒక్కడే! అని అర్థమవుతోంది. గత 2 సం॥

నుండి మస్తాన్‌బాబా దర్గాలో ఉదయం 5:15 గం. శిర్డిసాయి ఆరతి, ఉదయ ప్రార్థన, ప్రదక్షిణలు చేస్తున్నాము. సాయంత్రం 6గం॥లకి ధూప్ ఆరతి, తర్వాత భరద్వాజ మాష్టారిగారి రచనలు ఒక అరగంట సేపు చదువుతున్నాము.

**శ్రీమతి ఉష, ఫోన్ నెం: 94932 41196**

భరద్వాజ మాష్టార్ గారు చెప్పారని నల్లమస్తాన్ గారి దర్గాను దర్శిస్తుంటాము. ప్రతి 6 నెలలకి ఒకసారి గొలగమూడి శ్రీ వెంకయ్యస్వామి వారిని దర్శిస్తాము. అలా ఒకసారి దర్శించినప్పుడు అక్కడ వున్న రాత్రి స్వప్నంలో 'దర్గాకు తీసుకువెళ్ళు' అనే మాటలు వినబడ్డాయి. అప్పటినుండి ప్రతివారం నల్లమస్తాన్‌గారి దర్గా దర్శిస్తున్నాము. మాష్టారిగారి దయవలన నల్లమస్తాన్ గారు, వెంకయ్యస్వామి వారు, ఇతర మహనీయులంతా ఒకటే అనే భావం వుంది.

**షేక్ నజీర్, బ్రాడిపేట, ఫోన్ నెం: 94404 40479**

తెనాలి దగ్గర పల్లెటూర్లో వుండే నా చెల్లెలు, నా బావ గొడవపడి నా చెల్లెలు వాళ్ళింట్లో నుండి అలిగి మా యింటికి వెళ్తున్నానని చెప్పి అందరి ముందర ఆటో ఎక్కి బయలుదేరింది. కానీ మా యింటికి రాలేదు. మాకు విషయం తెలిసి మా బంధువులందరికి ఫోన్ చేసి కనుక్కున్నాను. ఎక్కడా ఆచూకిలేదు. మేము పోలీసుకేసు పెట్టాము. రెండవరోజు కేసు విషయమై సి.ఐ.తో మాట్లాడదామని వెళుతుండే దర్గా దగ్గర ఆగి బాబాతో నా చెల్లెలి ఆచూకీ దొరికేటట్లు చేయమని ప్రార్థించాను. తర్వాత ఒక బంధువుల యింటి నుండి ఫోన్ వచ్చి నా చెల్లెలు వాళ్ళింట్లోవుందని చెప్పారు. అసలు జరిగిన విషయమేమిటంటే నా చెల్లెలు తన భర్త మా యింటికి వచ్చి గొడవచేస్తాడేమోనని ప్రక్క గ్రామంలో వుండే బంధువుల ఇంటికి వెళ్ళి వాళ్ళని ఎవరు ఫోన్ చేసినా చెప్పవద్దన్నది. కానీ నేను దర్గాలో స్వామిని ప్రార్థించిన తర్వాత మా బంధువులింటి పెద్ద నా చెల్లెలితో మీ అన్నకు చెప్పకుండా నువ్విక్కడ వుండడం తప్పమ్మా అని నాకు ఫోన్ చేసి చెప్పారు. బాబాకు ప్రార్థన చేస్తే ఎక్కడో తెనాలి దగ్గరవుండే మా బంధువులకి ప్రేరణ కలిగి నాకు వెంటనే ఫోన్ చేయుటమంటే మస్తాన్‌బాబా గారు సర్వప్రేరణాధికారి అని తెలుస్తుంది.

**డాక్టర్ విజయలక్ష్మిగారు, ఫోను నెం: 98856 12098**

1. నేను 1996లో గుంటూరుకి చదువుకోవటానికి వచ్చినప్పుడు చీరాల శ్రీ మీరా సాహెబ్ గారి సలహా ప్రకారం మస్తాన్‌బాబా దర్గాకు రెగ్యులర్‌గా

వెళుతుండేదాన్ని. నా అక్కయ్యకు ఒక ఆడపిల్ల. తర్వాత 4 ఏళ్ళదాకా గర్భవతి కాలేదు. ఈసారి మగపిల్లవాడు కావాలని కోరిక. నేను ఉరుసురోజు (2006) నల్లమస్తాన్ దర్గా దగ్గర కూర్చొని 'బాబా! మా అక్కయ్యకు మగపిల్లవాడు పుట్టేటట్లు చెయ్యి, వచ్చే సంవత్సరం ఉరుసుకు పిల్లవాడ్ని ఎత్తుకొని నీ ఆశీర్వాదం కోసం వచ్చేటట్లు చెయ్యి' అని ప్రార్థించాను. మూడు నెలలు గడిచినా ఏ విషయం తెలియలేదని ఆందోళన చెందుతూ దర్గా దగ్గర కూర్చొని 'ఏమిటి బాబా యింకా అక్కయ్యకు గర్భంలేదని' వాపోయాను. ఆ తర్వాతరోజు అక్కయ్య ఫోన్ చేసి తను గర్భవతిని అని చెప్పింది. సకాలంలో ప్రసవం అయ్యి మగపిల్లవాడు జన్మించాడు. మా అక్కయ్య పిల్లవాడ్ని ఎత్తుకొని 2007 సంవత్సరం ఉరుసుకి తీసుకు వెళ్ళి బాబా ఆశీర్వాదం పొందాము.

2. మా పిన్నివాళ్ళు తమిళనాడులో వుంటారు. ఆమెకి తీవ్ర అనారోగ్యం వల్ల ఆమెను వెంటిలేటర్ మీద పెట్టారు. వారం రోజులైనా ఏమీ స్పందన రాలేదు. (వెంటిలేటర్ అంటే కృత్రిమ శ్వాసను అందించే యంత్రం. సహజంగా శ్వాస తీసుకోలేని వారిని ఆ యంత్ర సహాయంతో సామాన్యంగా 2,3 రోజులలో సహజ శ్వాసను చేకూరుస్తారు). ఆమె పిల్లలు ఇంటర్‌మీడియట్, డిగ్రీలు చదువుతున్నారు. మేమంతా కూడా మా పిన్ని బ్రతికి తన పిల్లలు ఒక స్థాయికి వచ్చేదాకా వుండాలని మస్తాన్‌బాబా గారిని ప్రార్థించాము. మహాద్భుతంగా వెంటిలేటర్ మీద ఒక వారం రోజులు స్పందించని మా పిన్ని తిరిగి బ్రతికి 3 నెలల్లో బాబా దయ వలన మామూలు మనిషైంది. తర్వాత ఆమె ఒక మూడు నెలలు మాత్రమే ఏ ఇబ్బందీ లేకుండా బ్రతికి మరణించింది. నేను చదువుకున్న సైన్సు ప్రకారం చనిపోవలసిన వ్యక్తిని, బాబా తన దివ్యలీలతో బ్రతికించేసరికి మస్తాన్‌బాబా మీద విశ్వాసం మరింత దృఢపడింది.

'చచ్చి బూడిదైనా రమ్మంటే వచ్చేదే కదయ్యా!' అని శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి (గొలగమూడి) అభయమిచ్చినట్లు, సద్గురువులు తమ భక్తుల విశ్వాసం పెంపొందించేందుకు ఇలాంటి లీలలు చేయటం అందరి సద్గురువుల జీవిత చరిత్రలలో చూడవచ్చు.

**లోహితగారు, ఫోను నెం: 0863-2358 596**

మా అమ్మాయి నీహాకి 8 సం॥ల వయస్సులో జ్వరం, వాంతులు, విరోచనాలతో డీలా పడిపోయింది. ప్రముఖ పిల్లల డాక్టరు నాయుడమ్మగారి

దగ్గర వైద్యం చేయించాము. వైద్య పరీక్షలలో ఏమీ అనారోగ్యం కనపడలేదు. ప్రతి రోజు 102 డిగ్రీల జ్వరం వుండేది. మందు వేస్తే తగ్గి మర్నాడు అంతే జ్వరం వచ్చేది. మలేరియా కాదు. ప్రతిరోజూ 450/- రూ. ఇంజక్షన్లు ఎన్ని రోజులు వేయించామో తెలియదు. ఎవరో చెప్పగా విని నల్లమస్తాన్ దర్గా దగ్గర తాయత్తు కట్టించాము. తగ్గితే మరలా దర్శనం చేయించుకుంటామని చెప్పుకున్నాను. దర్గాకి వెళ్ళి వచ్చిన రెండు రోజులకి డాక్టర్ నాయుడమ్మగారు మా వారితో పిల్లకు క్యాన్సర్ వున్నట్లుందేమో అందుకే వైద్య పరీక్షలలో ఏమీ నిర్ధారణ కావట్లేదు. అందువలన మీ పిల్లని రాయవేలూరు కాన్సర్ ఆసుపత్రికి తీసుకెళ్ళమని చెప్పారు. ఈ విషయం విని మావారు చాలా డీలా పడ్డారు. ప్రయాణానికి సిద్ధం అవుతున్నారు. ప్రతిరోజులాగే ఆ రోజుకూడా టెన్నిస్ ఆడడానికి వెళితే అక్కడ పేరయ్యగారు, ప్రేతాలజి ప్రొఫెసర్ మావారు డల్‌గా వుండటం చూసి కారణం అడిగి తెలుసుకొని 'చిన్నపిల్లకు క్యాన్సర్ ఏమిటి? నీవు నీ పిల్లను తీసుకొని రేపు మధ్యాహ్నం మెడికల్ కాలేజి లాబొరేటరీకి రమ్మని' చెప్పారు. తర్వాత రోజు తీసుకువెళితే ఏదో పరీక్షచేసి అమ్మాయికి రక్తంలో ఏమీ యిబ్బంది లేదు. ఇస్నోఫిలిస్‌లాగా వుందని టెట్రాజన్ అనే మాత్ర యిచ్చి వాడమన్నారు. రెండుపూటలా ఒక్కొక్క మాత్ర మాత్రమే వేసాము. తర్వాత నుండి జ్వరం తగ్గి మామూలు మనిషైంది.

నల్లమస్తాన్ దర్గా దగ్గరకు వెళ్ళి తాయత్తు కట్టించాకనే ఆయన దయవల్ల పరీక్షలో తేలి 10 పైసల మాత్రతో అనారోగ్యం పోయిందని నేను తలుస్తున్నాను.

## మస్తాన్ ఆలీ, లింగరావు పాలెం, గుంటూరు జిల్లా

నేను రైతును. నా మనస్సులో ట్రాక్టర్ కావాలని వుంది. చందారంలో మస్తానయ్యగారు ఒక వ్యక్తి ద్వారా నువ్వు ట్రాక్టర్ కొంటావులే అని చెప్పారు. 4 సం॥లకి ఒక ట్రాక్టర్ కొన్నాను. ఇంతకు ముందు ఇల్లు కడతావులే అని చెప్పారు. చేతిలో 30 వేలు మాత్రమే వుంది. కొన్ని సం॥లకు ఇల్లు పూర్తయింది. నేను ప్రతివారం దర్గాను దర్శించుకుంటాను. ఇంకా ఎప్పుడు వీలైతే అప్పుడు ఇక్కడకు వస్తుంటాను. ఒక్కరోజు లేటైనా సరే మనసు అటే లాగుతుంది. ఒక్క గంటైనా ప్రదక్షిణలు చేయకుండా వెళ్ళలేనంటారు మస్తాన్ ఆలీ.

తప్పులు తెలిసి చేసినట్లయితే 'ఈ తప్పులు చేసాను కనుక ఇలా అయింది నాకు' అని నాకు అనిపిస్తూంటుంది. మరలా దారిలో

పెడుతుంటారు. నాకు 10 సం॥ క్రిందట నుండి కుడిప్రక్క కడుపులో నొప్పిగా వుంటూ ఉండేది, కానీ ఎక్కువ యిబ్బంది లేదు. డాక్టర్లకు చూపిస్తే బ్రతుకుతాడని గ్యారంటీ లేదని చెప్పారు. నేను మస్తానయ్యవారికి మ్రొక్కుకోలేదు. కానీ ప్రార్థించాను. నీరు తీస్తుండగా దగ్గితే చనిపోతాడని డాక్టర్లు చెప్పారు. కానీ విచిత్రం జరిగి నాకు దగ్గు రాలేదు. నీరు తీస్తుండగా వెనక్కు తగ్గిన మీటరు రీడింగ్ అనుకూలంగా ముందుకు మారిపోయింది. నేను బ్రతికాను.

మా అన్నదమ్ముల మధ్య స్థలం వాటాల విషయంలో తీవ్రంగా బేధాభిప్రాయాలు వచ్చాయి. అడ్డువచ్చిన వారిని చంపి అయినా సరే నా భాగం పొలం తీసుకుందామని అనుకున్నాను. కేసులు వచ్చినా సరే మానసికంగా సిద్ధంగా వున్నాను. మస్తాన్‌బాబావారు కలలో కనిపించి 'అంత కోపం పనికిరాదు, నేనున్నాను' అని అన్నారు. నేను బాజిబాబా దర్గాకు, తుమ్మలపాలెం దర్గాకు, మిగతా దర్గాలకూ తిరుగుతూ నన్ను బాగుచేసేది ఎవరు? అని మనస్సులో బాధ పడుతున్నాను. స్వామి వారు కలలో కనిపించి 'నేను నీకు దగ్గరలో వున్నాను కదా! నేను కాకపోతే నిన్నెవరు బాగుచేస్తారు?' అని అన్నారు. అంతకు ముందు ఒక ఎకరం పొలం తీసుకొని మిగిలింది నాకు ఇమ్మని అంటే మా అన్నగారు ఒప్పుకోలేదు. బాబా రెండవసారి కలలోకి వచ్చిన తర్వాత మా అన్న మనస్సు మారి నా మాటకు ఒప్పుకున్నాడు. ఈ విధంగా మా మధ్య కేసులు, పెద్దమనుషులు లేకుండా మమ్మల్ని కాపాడారని నేను నమ్ముతున్నాను. తగాదాలు పెద్ద మనుషుల దగ్గరకు వెళ్ళాయంటే కొట్లాటలు, కేసులు వచ్చి మా రెండు కుటుంబాలు ఎంతో నష్టపోయేవి. స్వామివారు నా అన్న మనస్సు మార్చి ఎంతో మేలు చేశారని నా నమ్మకం.

## ఎస్. బాలు, బాపట్ల

1. బాబా దగ్గరకు మా పూర్వీకుల నుండి వస్తుంటాం. బాబాగారిని తలుచుకోనిదే నేను బయటికి రాను. నా కుమారుడు పుట్టకముందే నాకు కలలో మస్తాన్‌బాబా కనిపించి 'నీకు బాబు పుడతాడు, నా పేరు పెట్టుకో అంటూ డెలివరీ అయినప్పుడు ఉన్న బాబును చూపించారు'. నిజంగా అలాగే బాబు పుట్టాడు. ఇప్పుడు లండన్‌లో ఎమ్.ఎస్. చేస్తున్నాడు.

2. నా మోటారు సైకిల్ బాపట్లలో పోయింది. రేపల్లెలో ఆ దొంగ బైక్‌తో సహా మా నాన్నగారికి ఎదురుపడి దొరికిపోయాడు. ఇంత రక్షణ

వుంది కాబట్టే మా వంశంలో అందరికీ ఆయన పేరు పెట్టుకుంటాము. నా కొడుకు పేరు మస్తాన్‌రావు, మా పెదనాన్నగారి కొడుకు పేరు మస్తాన్‌రావు. ఇంకా బాలుగారు యిలా అంటున్నారు. బాబా గురించి ఎంత చెప్పినా తక్కువే. కుల, మత ప్రసక్తి లేకుండా అందరినీ కాపాడుతున్నారు.

3. నేను 1978 సం॥లో (సుమారు 17,18 సం॥ల వయస్సప్పుడు) నిష్కారణంగా మర్డర్ కేసులో ఇరుక్కున్నాను. బాబా కలలో కనిపించి 'నువ్వేమీ చేయలేదు, నీకేమీ అవదు' అని అన్నారు. జైలు శిక్ష పడుతుందని అందరూ అనుకున్నారు. కానీ ఏమి అవలేదు. కేసు కొట్టేశారు.

4. మొన్న ఈ మధ్యే మా నాన్నగారు కోమాలోకి వెళ్ళారు. సెయింట్ జోసఫ్ హాస్పిటల్‌లో చేర్పించాము. డాక్టర్లు లాభం లేదన్నారు. అందరూ అతను చనిపోతాడు, శవం యింటికి వస్తుంది అనుకొని టెంట్‌లు, షామియానాలు సిద్ధం చేసి వుంచారు. కాని చివరి నిముషంలో బాగై సంతోషంతో తిరిగి ఇంటికి చేరాం. మా అమ్మ పరిస్థితి కూడా అలానే జరిగింది. రెండు కాళ్ళు విరిగిపోయాయి. ఇక్కడ హాస్పిటల్‌లో చూపించి దర్గా దగ్గరకు వచ్చి తలనీలాలు సమర్పించి దర్శించుకొంటే ఇప్పుడు పూర్తిగా బాగయింది.

## ఫరూక్ ఖాన్, గుంటూరు

ఇక్కడికి వచ్చిన రౌడీ షీటర్‌లు కూడా మంచిగా మారి పోయారు. మస్తానయ్యగారి ఉరుసు అంటే అందరికీ పండగే. హిందువులు, ముస్లింలు కలిసి పని చేస్తారు. ఆయన పేరుతో కొన్ని లక్షల మంది బ్రతుకుతున్నాము. అన్న, తమ్ముడు, స్నేహితులు, స్వంత తండ్రినిగానీ, కొడుకునుగానీ మనం నమ్మటానికి లేదు. కాని ఇక్కడ స్వామిని నమ్మి ఎవ్వరూ మోసపోలేదు, మోసపోరు. ఇక్కడ దర్గా 24 గంటలు తెరిచే వుంటుంది. రాజకీయ నాయకులు గెలిచే ముందు, గెలిచిన తర్వాత ఇక్కడకు వస్తుంటారు. ఈ ప్రపంచం 2012 లో ఏదో అయిపోతుందని అంటున్నారు. మానవుడు చెప్పిందల్లా ఆయిపోతే ఇక ఈయన (నల్లమస్తాన్ గారు) ఎందుకు? ఎక్కడైనా పాపాలు జరిగితేనే అట్లాంటి ఆపదలు వస్తాయి. నాకు బ్రహ్మ అయినా, క్రిష్టియన్ దేవుడైనా, అల్లా అయినా ఒక్కడే.

## మంగమ్మ, నారాకోడూరు (గుంటూరుకు 5/- రూ. చార్జి)

ఈమెకు బాబా స్వయంగా కలలో ఆపరేషన్ చేశారు. మందులిచ్చారు. పత్యం చెప్పారు. ఇంకెక్కడికీ వెళ్ళనివ్వకుండా కలలోనే రప్పించుకుంటారు.

ఆమె తన దివ్యానుభవం యిలా చెపుతోంది.

నా భర్త మంచాల భాస్కర్‌రావు. మేము యాదవులం. 15 సం॥ క్రితం నాకు గుండెల్లో నొప్పి, తలనొప్పి, చెవినొప్పి, యూరిన్ పోసుకునే దగ్గర నొప్పి వస్తుండేది. 3సం॥ల పాటు డాక్టర్‌ల చుట్టూ తిరిగి లక్ష రూపాయలు ఖర్చుపెట్టాం. ఫలానా జబ్బు అని చెప్పరు. ఆఖరుకు చెవినొప్పికి మాత్రం ఆపరేషన్ చేశారు. ఆపరేషన్‌కు 4,000 రూ. ఖర్చు అయింది. అప్పటినుండి అన్నం కడుపులోనికి పోవటంలేదు, మనిషిని పాడైపోయాను. భయం, గాబరాగా వుండేది. బాజినాయన (దర్గా) దగ్గరకు వెళ్ళాను. అక్కడ కొంచెం అన్నం తినగలిగాను. కాబట్టి మా నాన్న సలహా ప్రకారం ఒక సంవత్సరం అక్కడ వున్నాను. బాధలు తగ్గిన తర్వాత ఇంటికి వస్తే 3 నెలలు బాగా వుండి మళ్ళీ బాధలు మొదలైనాయి. మళ్ళీ బాజినాయన దర్గా దగ్గరకు వెళ్ళాను. ఇలా 3,4 నెలలు వుండటం రావటం జరుగుతూ 8 సంవత్సరాలు గడిచిపోయాయి. బాజినాయన నల్లమస్తాన్ దర్గా దగ్గరకు వెళ్ళమని చెప్పారు. తరువాత నల్లమస్తాన్ బాబావారి దగ్గరకు వచ్చాను. 5 నెలలు గడిచిపోయాయి. బాధలు తీవ్రం అయ్యాయి. గొంతు దగ్గర నొప్పితో అన్నం తినలేకపోయేదాన్ని. బ్రతుకు మీద ఆశ పోయింది. అయినా సరే ఇంటికి వెళ్ళకుండా చచ్చిపోతే ఇక్కడే చచ్చిపోదామని నిర్ణయించుకున్నాను.

ఒకరోజు రాత్రి మస్తాన్ బాబావారు కలలో కనిపించి ఆపరేషన్ చేశారు. తెల్లవారి ఆపరేషన్ చేసిన గుర్తు పొట్టపై స్పష్టంగా కనిపించింది (ఇప్పటికీ వుంది). మా ఆయనకు కూడా కలలో నాకు ఆపరేషన్ చేసినట్లు చెప్పారు. అందువలన మా ఆయన నా దగ్గరకు వచ్చి 10 రోజులుండి వెళ్ళిపోయారు. ఆరోగ్యం బాగయిన తర్వాత 2,3 నెలలుండి ఇంటికి వెళ్ళిపోయాను.

తర్వాత కొత్త బాధలు మొదలైనాయి. యూరిన్ పోస్తే గడ్డలాగా వచ్చి బాధతో అల్లాడిపోయేదాన్ని. మా తోడికోడలును తీసుకొని హాస్పిటల్‌కు వచ్చాను. మందులిచ్చి వారం రోజులుండమన్నారు. ఇంటికి వచ్చేసి మందులు తింటూ ఒక శుక్రవారం మస్తాన్ దర్గాకు నిద్ర చేద్దామని వచ్చాను. దర్గా వరండాలోనే స్తంభం దగ్గర పడుకున్నాను. రాత్రి పది గంటలకే నిద్రలో స్వామి తన రూపంలో కనిపించి పొత్తికడుపు కోసి ఆపరేషన్ చేశారు. సూదులు, మందులు స్వామివారు స్పష్టంగా చూపించారు. కొబ్బరి బోండాలు చూపించారు. మెలకువ వచ్చి లేవబోతే నీరసంగా వుండి లేవలేకపోయాను.

అనుమానం వచ్చి పొట్ట చూస్తే మచ్చ స్పష్టంగా వుంది. మూడవరోజు గిన్నెలో కొంచెము అన్నం చూపించారు. అలాగే తిన్నాను. 4 వ రోజు అన్నం, ఒక మాంసం ముక్క చూపించారు. ఆవిధంగానే తిన్నాను. బాధలు పూర్తిగా తగ్గిపోయాయి. అప్పటి నుండి బాబాగారు ఎక్కడికీ వెళ్ళనివ్వకుండా స్వప్న దర్శనం యిచ్చి పిలుస్తుంటారు. సంవత్సరానికి 10 రోజులు మాత్రం తిరుపతిలో నిద్ర చేసి రమ్మని స్వప్నంలో చెపుతారు. స్వామివారు రెండవ ఆపరేషన్ చేసిన దగ్గరనుండి ఒక్క మాత్రకూడా వేసుకోలేదు. ఆరోగ్యం పూర్తిగా బాగుంది.

## సుభానిగారు, గుంటూరు

నేను నాలుగు సంవత్సరాలనుంచే మస్తాన్‌బాబావారి దగ్గరకు వస్తున్నాను. ఢిల్లీ, ఆజ్మీర్ బాబాల వద్దకు వెళ్ళి వచ్చాను. ప్రతి శుక్రవారం మస్తాన్‌బాబా వారి దగ్గరకు రాకుండా ఏమీ చెయ్యను. మా షాపు పేరు కూడా బాబా పేరుతో వుంటుంది.

1. 6 నెలల క్రితం (2009లో) మా చెల్లెలి పెళ్ళి కుదిరింది. పెళ్ళి వెంటనే చేయాలని వారు అన్నారు. నా దగ్గర డబ్బులు లేవు. కాని బాబా వద్దకు వచ్చి మ్రొక్కుకున్నాను. బాబా పైనే భారం వేసి 2,000 రూపాయలతో పెళ్ళి కార్డులు ప్రింట్ చేసి బాబా సమాధికి వచ్చి వారికి మొదటగా కార్డు ఇచ్చి ప్రార్థించాను. 15 రోజుల క్రితం డబ్బు లేదు అన్నవారు వారంతటవారే ముందుకొచ్చి అన్ని రకాలుగా సహాయం చేశారు. 10 లక్షలు అనుకోకుండా కుదిరి వైభవంగా పెళ్ళి జరిగింది. రెండు వేల మందికి భోజనాలు పెట్టాం. ఇదంతా మస్తాన్‌బాబా దయ!

2. ఎలక్షన్ టైమ్‌లో మా అమ్మగారు తనకి 'మున్సిపల్ కార్పొరేటర్ నామినేటెడ్ పోస్ట్' రావాలని మ్రొక్కుకున్నాను. ఆమెకు ఆ పోస్ట్ వచ్చింది. ఆమె హార్టు పేషెంటు, కాళ్ళువాపులతో నడిచే ఓపిక లేకుండా ఉండేది. బాబావారికి మ్రొక్కుకున్న తర్వాత ఆరోగ్యం బాగుపడింది.

3. నాపై కేసు ఉండటం వలన గుంటూరులో నాకు ఎవరూ పిల్లను ఇవ్వటానికి ముందుకు రాలేదు. నాకు పెళ్ళి జరగదని అందరూ అనుకున్నారు. మా అమ్మగారు అన్ని దర్గాలకు తిరిగేవారు. నేను ఢిల్లీ, అజ్మీర్ దర్గాలకు కూడా వెళ్ళి వచ్చాను. మస్తాన్ బాబావారి దయవలన అమ్మాయి వాళ్ళే కోరి ముందుకు వచ్చి కట్నం ఇచ్చి పిల్లనిచ్చారు. పెళ్ళైన రెండవవారమే నా భార్యతో మస్తాన్‌బాబావారి దర్గాకు వచ్చి దర్శించుకున్నాను.

ఏది ఏం జరిగినా మొదట నేను బాబాకు ప్రార్థన చేస్తాను.

## వెంకటరావుగారు, దోగుపర్తి గ్రామం, గుంటూరు జిల్లా

వారు తన జీవితం వ్యసనపరుడిగా ఉండి బాధలుపడుతూ వుండే దశ నుండి బాబాగారి దయవలన ప్రశాంతమైన దశకు ఎలా మారిందో ఈవిధంగా వివరించారు.

1. నేను మొదట పెద్ద త్రాగుబోతును. నా భార్యకు తీవ్రంగా బహిష్టు బాధ వుండేది. రోజుకు 4 చీరలు తడిసిపోయేవి. కాకాని బాజినాయన దగ్గరకు వెళ్ళి ఒక సంవత్సరం వున్నాము. తరువాత ఒక సంవత్సరం పేరెచెర్ల బాబా దగ్గరకు వెళ్ళి వున్నా గుణం కనిపించలేదు. ఇంక ఆశ వదిలేసి చనిపోతుందనుకొని ఏడుస్తూ కూర్చొని వున్నాను. చొక్కాకూడా చిరిగి వుంది. అటు ప్రక్కగా ఒక 80 సంవత్సరాల ముసలాయన నెమ్మదిగా వస్తూ నన్ను ఒక బీడీ అడిగాడు. నాకు ఒళ్ళు మండింది. నేనొక ప్రక్క ఏడుస్తుంటే ఈయన ఏంటి అని. మస్తాన్‌బాబాయే అలా వచ్చారు. అక్కడే గోడ వెంబడి నా భార్యకు గడ్డలు గడ్డలుగా మైల పడింది. ఆ ముసలాయన ఆమె దగ్గరగా వెళ్ళి చూసి వచ్చాడు. అంతే తరువాత నుండి ఆమెకు హై బ్లీడింగ్ తగ్గిపోయింది. మరి ఇంతవరకు ఆ సమస్య లేదు.

2. నేను త్రాగుడు మానేసి పేరేచర్ల దర్గాలో ప్రతిరోజు ఉదయం 4 గంటలకు స్నానం చేసి సాంబ్రాణి ధూపం వేసి ఒకగంటసేపు పారాయణ చేస్తున్నాను. మరలా పని అయిన తర్వాత సాయంత్రం దర్గాకు వచ్చి దర్శనం చేసుకుంటున్నాను. ఈ మధ్య మా ఆవిడకి చికెన్‌గున్యా వ్యాధి వచ్చింది. పేరేచర్లలో 400 రూపాయల ఖర్చు అయింది. ప్రైవేటు ఆసుపత్రిలో 10 రోజులు, గవర్నమెంటు ఆసుపత్రిలో 7 రోజులు వుంచాము. ఫలితం లేదు. లాభం లేదని మస్తాన్‌బాబా దర్గాకు తీసుకు వచ్చాము. మందులు ఆపి వేసి స్వామిపై భారంతో నీరు, స్వామి సమాధిపై పువ్వులు (గులాబి) తింటూ అవే మందులుగా తలచాము. పూర్తిగా ఆరోగ్యవంతురాలయింది.

3. మా పెద్ద కుర్రవాడికి బుద్ధి స్థిరం లేదు. అతనికి పెళ్ళీడు వచ్చిన కూతురు వుంది. అందువలన మస్తాన్‌బాబావారి దర్గా దగ్గర ఏడుస్తూ కూర్చున్నాము. స్వామివారు కలలో కనిపించి సంబంధం మీ యింటికే వస్తుందని చెప్పారు. సంబంధం వారు 3 రోజులలో వస్తారనగా కలలో ఒక లారీ అందులో మా రెండవ అబ్బాయి, అమ్మాయి, ఒక హస్తపు గుర్తు (పంజా) కనిపించాయి. ఆ మూడవ రోజు పెళ్ళివారు వచ్చారు. వారు

ఆస్థిపరులు, అబ్బాయి గుణవంతుడు. నాగార్జున యూనివర్సిటిలో పని. పెళ్ళి బాగా జరిగి సుఖంగా వున్నారు.

ఈ విధంగా స్వామివారు నా దుర్గుణాలను మార్చారు. స్థిరత్వం ఇచ్చారు. మా ఆవిడకు వ్యాధి పోగొట్టారు. మనుమరాలికి మంచి పెళ్ళి చేశారు. ఇంకేమి చెప్పగలమంటూరు శ్రీ వెంకటరావుగారు.

**ఎన్.వి.కృష్ణారావు మాష్టారు (సర్దార్ సాయి తేజ), 6వ లైను, 20వ అడ్డరోడ్డు, బ్రాడీపేట, గుంటూరు. ఫోన్ నెం. 94909 13774**

1982-83 సం॥ ప్రాంతంలో ప్రప్రధమంగా నా స్టూడెంట్స్ కాలేమస్తాన్ షా వలియా (నల్ల మస్తాన్‌బాబా) వారి ఉరుసు ఉత్సవానికి వెళ్ళి బూంది, ప్రసాదం తెచ్చి యిచ్చేవారు. ఆ తరువాత ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారితో కలిసి ప్రప్రధమంగా దర్గాను దర్శించుకొంటిని. ప్రముఖ శ్రీ రామ భక్తులు శ్రీ రంగన్నబాబుగారు ప్రతి నిత్యం వారి అంకిత భక్తులైన శ్రీ జొన్నలగడ్డ భానుమూర్తిగారితో కలిసి దర్శించుకొనే వారని శ్రీ భానుమూర్తిగారు నాతో చెప్పేవారు. శ్రీ రంగన్నబాబుగారి లీలలను ప్రింటుచేయవలసినదిగా భానుమూర్తిగారు నన్ను కోరి వున్నారు. ఆవిధంగా మహా భక్తుల సలహాతో శ్రీ కాలేమస్తాన్‌షా వలియా వారిని దర్శించుకోవటం మొదలైంది. 1988 వ సం. అరండల్‌పేటలో 4 వలైను శివాలయంలో బాబా మందిరం శంఖుస్థాపనకు మార్చి 10 వ తారీకున ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారిని విజయవాడ ముత్యాలంపాడు సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ అనంతరం నేను గుంటూరుకు కారులో తీసుకురావటం జరిగింది. మహనీయుల సాంగత్యంతో శ్రీ కాలేమస్తాన్‌షా వలియా మరియు అవధూతల మీద భక్తి శ్రద్ధలు కలిగినవి. ఆ సమయంలోనే గొలగమూడి భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి లీలలను చదివి ప్రభావం పొందటం, ప్రచారం చేయటం జరిగింది.

1. అదే సంవత్సరం తాజుద్దీన్ బాబాగారి శిష్యులు శ్రీ ఖాదర్ బాబాగారు (విజయనగరం) వారి శిష్యులు శ్రీ చీరాల మీరా సాహెబ్‌గారు మరియు చీమలపాడు అతావుల్లా బాబాగార్లతో మస్తాన్‌బాబాగారిని దర్శించుకున్నాను. మరు సంవత్సరం ఉరుసు ఉత్సవానికి చీరాల మీరాసాహెబ్‌గారు, నేను, తిరుమల, డాక్టర్ రఘురాం అందరం కలిసి దర్గాలో చాలాసేపు ప్రార్థనలు చేశాము. ఆ తర్వాత చాలా రద్దీగా వుండటం వలన దర్గాలోనివారు, నేను విడిపోతిమి. వారి గురించి చాలాసేపు వెతికి రాత్రి 10 గంటల ప్రాంతంలో

యింటికి చేరుకున్నాను. మరుసటిరోజు ఉదయం (తెల్లవార గట్ల) 3గం॥ 30ని॥లకి దర్గాలో అభిషేకానికి వెళ్ళాలని గట్టిగా నిశ్చయించుకొని నిద్రపోతిని. స్వప్నంలో శ్రీ మస్తాన్ బాబాగారికి వెండి, బంగారు బిందెలతో గంగ, యమున, సరస్వతి నదుల నుండి పుణ్యతీర్థాలు తెచ్చిపెట్టిరి. కొన్ని బంగారు బిందెలతో ఆవుపాలు, తేనె, ఆవుపెరుగు, పంచదార, ఆవు నెయ్యి నింపి వున్నవి. సుగంధ ద్రవ్యాలు పెట్టి వున్నవి. పునుగు, అత్తరు, జివ్వారి, మంచి గంధం మొదలగునవి బంగారు గిన్నెల నిండుగా పెట్టి వున్నవి. దిగంబరంగా వుండి, జటాజూటములు కాళ్ళవరకు వేళ్ళాడుతూ, రాగి రంగు దేహాలు కలిగి ఎంతో తేజస్సుతోను, కళ్ళు ఎంతో కాంతివంతంగాను విభూతి రేఖలు ధరించిన అవధూతలు చాలామంది వుండిరి. వారు అంతా ఏవేవో ఉచ్ఛరించుచున్నారు. నన్ను శ్రీ మస్తానయ్యగారు పిలచి తనకు అభిషేకము చేయమని సైగచేసిరి. నేను మెల్లగా వినయంగా వారిని సమీపించి అభిషేకం చేసితిని. అప్పుడు అక్కడ వెయ్యి విద్యుత్ దీపాలు, వందలమంది సూర్యులు ఒక్కసారి వెలిగిన కాంతి వుంది. మనస్సు చాలా సంతోషంగా వుంది. అభిషేకం అవ్వగానే ప్రసాదం, చందనం, మిఠాయి బూంది ఇచ్చారు. చాలా సంతోషపడి మస్తాన్‌బాబాకు కోటి దండ ప్రణామములు అర్పించాను. ఇది స్వప్న సారాంశము.

ఆ తర్వాత ఎంతో మంది రోగులకు, యిబ్బంది పడేవారికి కష్టాలు నష్టాలు ఎదుర్కొనేవారికి దర్గాలో ప్రదక్షిణలు చేయమని, ఆ చోట బావిలోని నీరు తీర్థంతో సమానమని, ఎందుకంటే శ్రీ మస్తాన్ షా వలియా వారి సమాధిని ఆ బావిజలం నిత్యం స్పర్శిస్తూ వుంటుంది కావున ఆ తీర్థం తీసుకొంటే సమస్త వ్యాధులు పోతాయని చెప్పేవాణ్ణి. అలా చాలామంది ప్రదక్షిణలు చేసి, నిద్రలు చేసి, ఆ తీర్థమును స్వీకరించి తమ కష్టాలను, రోగాలను రూపుమాపుకున్నారు.

2. మా శ్రీమతిని ఒకసారి హాస్పిటల్‌లో చేర్పించితిమి. అప్పుడు మస్తాన్‌బాబావారు స్వప్నంలో కనపడి దర్గాలోని కొబ్బరికాయ, నిమ్మకాయలు, తావీదు కట్టమని చెప్పిరి. అలా కట్టగానే బాబా దయ వలన చాలా త్వరగా సంపూర్ణ ఆరోగ్యవంతురాలయింది.

3. 1994లో ఆదిత్య నగర్ సాయిరాం మందిరానికి విగ్రహాన్ని తెచ్చుటకు విరాళములు వసూలు కాలేదు. అప్పుడు నేను, శ్రీ టి.వి.కోటేశ్వర్‌రావుగారు యిద్దరమూ దర్గాలో ప్రదక్షిణలు చేసి విగ్రహానికి పైకం ఏర్పాటు చేయించిన

'చద్దర్' కప్పుతామని మ్రొక్కుకొంటిమి. మ్రొక్కుకున్న వారానికి జయపూర్‌లో విగ్రహానికి అడ్వాన్స్ పంపగలిగితిమి. ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారి జన్మదినము అక్టోబర్ 30 వ తేదీన శ్రీ సాయిబాబా విగ్రహం వచ్చినది. వెంటనే మ్రొక్కుబడి తీర్చుకొంటిమి.

4. శ్రీ పట్నంబజారు బాబావారు ఉరుసు రోజున గుర్రం వచ్చే సమయానికి పట్నం బజారులో మా చేత మరమరాలు, వేరుశెనగ పప్పు, బెల్లం, ఎండు ఖర్జూరాలు, కిస్‌మిస్, పటిక బెల్లం, అటుకులు, కొబ్బరి తురుము, పచ్చకర్పూరం, ఏలక్కాయలు కొట్టించి కలిపి గుర్రానికి నివేదన చేయించేవారు. ఆ తరువాత 2 కిలోల తీపి బూంది సమర్పించేవారు. ఉరుసుకు టపాకాయలు కాలుస్తుంటే ఆ మోతలకు ఆయన చిరునవ్వులు చిందిస్తూ వుండేవారు. గుర్రమునకు నివేదించిన తర్వాత అందరకు ఆయన స్వహస్తాలతో ప్రసాదం పెట్టి టీ యిచ్చేవారు. ఒకసారి ఉరుసుకు దర్గాలో అభిషేకం జరిగిన తర్వాత సమాధి (పాలరాతిని) నీరు లేకుండా, తడి లేకుండా గుడ్డలతో తుడిచాము. వాటిలో ఒక ఆకుపచ్చని గుడ్డ చిన్నది (జేబు రుమాలంత సైజు) నా వద్ద వుంచుకున్నాను. తర్వాత పట్నం బజారు స్వామి వద్దకు రాగానే నా జేబులోంచి ఆ గుడ్డ తీసుకొని తన గుడ్డమూటలో వుంచుకున్నారు.

5. సుమారు 2000 సం॥ డిసెంబర్ నెలలో దత్తజయంతికి చేబ్రోలు దగ్గర గల శ్రీలక్ష్మీకాంతానంద యోగివర్యులు నిర్మించిన శ్రీ గాయత్రి మాత (ఇక్కడ స్వయంభువుగా వెలసిన శ్రీ చక్రమున్నది), శ్రీ మేధా దక్షిణా మూర్తి, శ్రీ దత్త ఆలయాలలో, నేను నిర్మించిన శ్రీ ఆదిత్యనగర్ సాయిరాం మందిరంలో గల దత్త మందిరంలో, పట్టాభిపురం దత్తమందిరంలో, అరండల్ పేట శివాలయం ఆవరణలో గల దత్త మందిరంలో అన్నిచోట్ల నేను అభిషేకాలు చేయిస్తున్నాను. మొదట ఆదిత్యనగర్ బాబా గుడికి వెళ్ళి ఒక రుద్రాభిషేకానికి పూజలో పాల్గొనే సరికి దత్తస్వామి బయలుదేరి మస్తాన్ దర్గాకు వెళ్ళమని చెప్పారు. వెంటనే బయలుదేరి అరండల్‌పేట శివాలయంలో గల దత్త మందిరానికి వెళ్ళగా అచట అభిషేకం కన్నుల పండుగగా జరుగుతోంది. చాలామంది భక్తులు నిలబడి అభిషేకాన్ని తిలకిస్తూ వున్నారు. అందరికంటే నేను వెనకగా నిలబడి వున్నాను. దత్త మంత్రాన్ని పఠిస్తున్నాను. ఇంతలో శ్రీ మస్తాన్ షా వలియా వారు నన్ను దర్గాకు వెంటనే బయలుదేరి వెళ్ళమని ఆజ్ఞ యిచ్చారు. వెంటనే బయలుదేరి

దర్గాకు వెళ్ళాను. అచట 108 ప్రదక్షిణలు చేయగానే శ్రీ తిరుమలగారు, శ్రీ కొండయ్యగారు, ధర్మకర్త శ్రీ రావి రామ్మోహన్‌గారు మరి యితర భక్తులు చాలామంది నన్ను దర్గాకు ఆనుకొని పడమట వైపున గల బిల్డింగ్‌లో (రావి చెట్టు పక్కన) 'పఠన మందిరా'న్ని ప్రారంభోత్సవం చేయవలసినదిగా బలవంతపెట్టిరి. శ్రీ మస్తానయ్య గారి ఆజ్ఞ నా అదృష్టంగా భావించి అచట కొబ్బరికాయ కొట్టి, ధీపారాధన చేసి, అగర్ బత్తీలు వెలిగించి, కర్పూర హారతిచ్చి శ్రీ సాయి సచ్చరిత్ర, శ్రీ సాయి లీలామృతం, భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వార్ల చరిత్రలో కొన్ని అధ్యాయాలు పారాయణ చేసి అందరకు మిఠాయిలు పంచాను. ఇది గొప్ప అదృష్టంగా భావించాను.

6. ఒకసారి దర్గాలో ప్రదక్షిణలు చేస్తూ దత్త మంత్రాన్ని పఠిస్తున్నాను. ఇంతలో శ్రీ మస్తాన్ షా వలియా వారి సమాధి నుండి "17 'టీ'లు తెప్పించు" అని దివ్యవాణి వినపడినది. నేను అనుకున్న 108 ప్రదక్షిణాలు అవగానే 17 'టీ'లు తెచ్చివ్వమని ప్రక్కనే వున్న టీ స్టాలు అతనికి చెప్పాను. నిజానికి దర్గాలో నేను, ముత్తవలి, మరొక అతను వున్నాము. ఈ ముగ్గురికి 17 టీలు ఎందుకో నాకు అర్ధంకాలేదు. శ్రీ మస్తాన్ బాబాగారు చెప్పారు కదా అందులో ఏదో అర్థం వుండి ఉంటుంది అని నేను విభూది నుదుట రాసుకొని దర్గాలోపలకెళ్ళి, ప్రార్థన చేసి బయటకి రాగానే చీరాలనుండి ప్రముఖ సాయి భక్తులు, హజరత్ తాజుద్దీన్ బాబా భౌతికంగా దర్శనమిచ్చి ఆశీర్వదించిన చీరాల మీరాసాహెబ్‌గారు, వారి శిష్య బృందం, శ్రీ తిరుమలగారు, శ్రీ కొండయ్యగారు, మొదలగు భక్తులంతా 2 కార్లలోను మోటారు సైకిళ్ళపైన వచ్చి ప్రార్థన చేశారు. ఇంతలోనే చెప్పిన 'టీ'లు వచ్చాయి. అందరం 'టీ' తీసుకున్నాము. మేమంతా కలిసి 17 మందిమి అయ్యాము. సద్భక్తులకు 'టీ' సమర్పించిన భాగ్యము నాకు కలిగింది.

7. ఒకసారి శ్రీ మస్తాన్‌షావలియా వారు (సుమారు 1997లో) నాకు స్వప్న దర్శనమిచ్చి సత్తెనపల్లి శ్రీ ఫిరోజీషావారి సమాధిని దర్శించుకు రమ్మన్నారు. ఆ మరుసటి దినం ప్రొద్దుటే బయలుదేరి గుంటూరు నుండి సత్తెనపల్లి వెళ్ళి అచట శ్రీ ఫిరోజీషావారి సమాధి మందిరాన్ని దర్శించి వారికి ప్రణామములు సమర్పించుకున్నాను. శ్రీ ఫిరోజీషావారి మనుమడుగారు నన్ను ఆప్యాయంగా గౌరవించి, సత్కరించి వారింట భోజనము చేయవలిసినదిగా కోరారు. అది మహా ప్రసాదముగా భావించి వారింట భోజనము చేసితిని. ఇదో మరువలేని అనుభూతి.

8. 1995 ఫిబ్రవరి 9 వ తేదీన ఆదిత్యనగర్ శ్రీ సాయిరాం మందిర నిర్మాణము, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమమును శ్రీ షిరిడీ సాయిబాబావారు నాచే చేయించినారు. గొలగమూడి భగవాన్ శ్రీ వెంకయ్యస్వామివారి ఆరాధన ఆగస్ట్ 24 న 1992లో ప్రప్రధమంగా గుంటూరులో 'ఓం నారాయణ ఆది నారాయణ' నామముచే మొదలు పెట్టబడినది. అప్పటికింకా మందిర నిర్మాణము జరుగలేదు. అయినను 'శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి' వారి ఆరాధన చాలా దివ్యముగా జరిగినది. సుమారు 2,3 వేలమందికి అన్నసంతర్పణ చేయబడినది. శ్రీ పెసల సుబ్బరామయ్యగారు వ్రాసిన స్వామికృప పుస్తకములు (1రూ॥వి కొన్నివేలు) పంచి స్వామి పారాయణ చేయుటం జరిగినది. అటువంటి మందిరములో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమునకు శ్రీ చీరాల మీరాసాహెబ్ గారిని ఆహ్వానించుటకు చీరాల వెళ్ళితిని. వారు వేరే పని మీద వెళ్ళియుండుట వలన నన్ను వారింట మధ్యాహ్న భోజనం చేసియుండవలసినదిగా వారింట్లోని వారు కోరిరి. సాయంత్రం వారిని తోడ్కొని కారులో గుంటూరు చేరుకొనవలెను. వారి అమ్మాయి ఎంతో శ్రమ కోర్చి రకరకములైన వంటకములు వండినది. శ్రీ షిరిడీ సాయి, శ్రీ మస్తానయ్యగారు అనిన ఆ కుటుంబమునకు ఎనలేని ప్రేమ, భక్తి, గౌరవములు. అటులనే నన్ను బాబా అంకిత భక్తునిగా భావించి నాకోసం ప్రత్యేకముగా జీడిపప్పుతో చేసిన మసాలా వంటకము చాలా రుచికరముగా వున్నది. మొదటి మూడు ముద్దలు శ్రీ బాబాగారికి అర్పించి నమస్కరించుకొని ఆ ప్రసాదాన్ని నేను స్వీకరించాను. ఐదవ ముద్ద అలా స్వీకరించేసరికి శ్రీ కాలే మస్తాన్‌షావలియా (నల్ల మస్తాన్ బాబా) వారు నాకు చెవిలో ఆ అమ్మాయి వివాహము ఆగస్ట్‌లో జరుగునని సెలవిచ్చిరి. నేను వెంటనే చక్కటి భోజనము శ్రద్ధా భక్తులతో పెట్టావు తల్లీ! ఆయురారోగ్యాలతోను, అష్టఐశ్వర్యాలతో నీవు కలకాలం సుఖంగా బాబావారి ఆశీర్వాదముతో వుంటావు, నీ వివాహము ఆగస్ట్ నెలలో జరుగుతుంది అని పల్కితిని. అలానే వివాహం ఆగస్ట్ నెలలో జరిగింది. ఇదంతా శ్రీ కాలే మస్తాన్‌షావలియా వారి ఆశీర్వాదము.

9. ఒకసారి నల్లమస్తానయ్య దర్గాలో ప్రదక్షిణలు చేస్తూండగా దర్గాకు (బాబా సమాధికి) 4 గజాలదూరంలో రోడ్డుమీద చివటం అమ్మ దర్శనమిచ్చింది. ఒక్క నిముషం దర్గా వద్ద ఆగి, ఏవో సైగలు చేసి రోడ్డు వెంబడి దిగంబరంగా వెళుతోంది. నా ప్రదక్షిణలు అయిపోయినాయి. నేను

వెంటనే వెళ్ళి అమ్మను సమీపించి నమస్కరించుకున్నాను. అమ్మ ఆశీర్వదించింది. నేను సరాసరి అచటికి 200 గజాల దూరంలో వున్న పట్నం బజారు 'దత్తావధూత' రామస్వామిబాబా వారిని దర్శించుకున్నాను. వారు అఖిలాండేశ్వరి వచ్చింది. ఆది పరాశక్తి, దుర్గాదేవి వచ్చింది అన్నారు. నాకు వెంటనే చివటం అమ్మ స్ఫురించి అమ్మనే స్వామి యిలా అన్నారని తలంచి, ఆవిడ నూటికి నూరుపాళ్ళు చివటం అమ్మే అయితే నాకు రామస్వామిబాబా సన్నిధిలో దర్శనమివ్వాలి అని దణ్ణం పెట్టుకున్నాను. ఎదురుగా రోడ్డుమీద నిలబడి నా వైపే చూస్తున్నది. నేను పరుగున వెళ్ళి ఇడ్లీ, ఉప్మా ఆకులో పెట్టి అమ్మకోసం యివ్వమని హోటల్ యజమానికి చెప్పాను. నేను యిటు తిరిగే సరికి అదృశ్యమైంది. యింటికొచ్చి చివటం అమ్మ పుస్తకం పారాయణకోసం తీయగా ఆరోజే ఆవిడ తిథి, ఆవిడ సమాధి చెందిన రోజు.

10. ఒకసారి ఉరుసు ఉత్సవానికి ధీర్వాల్ నుండి ఒక ముస్లిం యోగి వచ్చాడు. ఆయన గొప్ప శక్తి సంపన్నుడు. నన్ను పిలచి టీ యిప్పించమని అడిగాడు. టీ ఇద్దరమూ కలిసి త్రాగాము. దక్షిణగా 2/-రూ॥ యిస్తే తీసుకొనలేదు. నీ గురువు దగ్గరకు వెళదాం రా! అని నన్ను పట్నం బజారు బాబా దగ్గరకి తీసుకువెళ్ళమని అడిగాడు. దర్గా నుండి మేమిద్దరం రామస్వామి దగ్గరకు వచ్చాము. స్వామి మా యిద్దరకూ తాను త్రాగిన కాఫీ యిచ్చారు. యిద్దరమూ త్రాగినాము. ఇందాక డబ్బులిస్తామంటే వద్దన్న వ్యక్తి నన్నడిగి 5/- రూ॥ తీసుకొని, కొంచెంసేపు ధ్యానించి 5/- రూ॥ స్వామి చేతిలో పెట్టి పాద నమస్కారం చేసుకొన్నాడు. ఆ తర్వాత స్వామి నన్ను ఆయన వెంట వెళ్ళి రమ్మన్నారు. ఇద్దరం కలిసి మళ్ళా దర్గాకు వచ్చాము. దర్గాలో ఆ యోగి ఒక భంగిమ చేసి చూపాడు. నేను అలాగే చేయగానే నాకు దివ్యశక్తి వచ్చినట్లు అనిపించింది. లీలా మాత్రంగా శ్రీ శిరిడీ సాయి దర్శనమిచ్చారు. ఆ యోగి నన్ను ఆశీర్వదించి గురు పాదాలు అత్యంత శక్తిప్రదములనియు, వాటిని ఎల్లప్పుడూ మనస్సులో స్మరిస్తూ వుండమని చెప్పాడు.

11. ఒకసారి అజ్మీర్ షరీఫ్ స్వప్న దర్శనమిచ్చి ఆశీర్వదించారు. స్వప్నంలో కనపడినది మాత్రము శ్రీ మస్తాన్ దర్గా. మరుసటిరోజు సుమారు 11 గంటల ప్రాంతంలో దర్గాకు వెళ్ళాను. అదో మండు వేసవి మే నెల 14 వ తేదీ అనుకుంటా - దర్గాలోకి ప్రవేశించే ముందు ద్వారం వద్ద మండుటెండలో

ఒక వ్యక్తి కూర్చుని 'అల్లాహు హక్‌బర్' (హక్ వరుడు) అని వేగంగా ఉచ్ఛరిస్తూ వున్నాడు. నేను లోపలికి వెళ్ళి ముతావలీతో అతను ఎండలో అలా మాడిపోతున్నాడు కదా నీడకొచ్చి కూర్చోమని చెప్పకపోయారా అని 'టీ' ఏమైనా ఇచ్చారా అని అడిగాను. లేదండి ఆయన ఉదయం 6 గంటలనుండి అలాగే కూర్చుని వున్నాడు. పచ్చి మంచినీళ్ళుకూడా త్రాగలేదు. టీ కూడా యిచ్చాము కాని త్రాగలేదు. అజ్మీరు వెళ్తాడుట, టికెట్‌కు డబ్బులు అడిగాడు అని ముతావలీ చెప్పారు. అలా అయితే తలా ఒక 10 రూపాయలు ప్రోగుచేసి యివ్వకపోయారా అన్నాను నేను. అలా కుదరదు ఒకళ్ళే యివ్వాలి అని అడిగారన్నారు. సరే అని నేను 108 ప్రదక్షిణలు చేయటం మొదలుపెట్టాను. కనీసం రెండుగంటలు పడుతుంది. అయ్యేవరకు అతను వుంటే నేనే ఆ టికెట్‌కు సరిపడా యిద్దామని సంకల్పించుకొని ప్రదక్షిణలు చేస్తున్నాను. ప్రదక్షిణలు పూర్తి అయినవి శ్రీ మస్తాన్‌షావలియా వారి సమాధికి నమస్కరించి ఆశీర్వాదము అందుకొని బయటకు వచ్చి ఆ వ్యక్తిని సమీపించి అజ్మీరు టికెట్‌కు ఎంత యివ్వమంటావు అన్నాను. సరిగ్గా 174 రూపాయలు అవుతుంది అన్నారు. సరిగ్గా 174 రూపాయలు వున్నాయి. అవి తీసి చేతిలో పెట్టి నమస్కరించుకున్నాను. ఒక్క అలౌకికమైన నవ్వు నవ్వి నన్ను ఆశీర్వదించి వెళ్ళిపోయాడు. అప్పుడు టికెట్ ధర విచారిస్తే సరిగ్గా గుంటూరు నుండి 174 రూపాయలు పాసింజరు రైలుకు వుంది. వెంటనే నేను పట్నం బజారు దత్తావధూత శ్రీ రామస్వామి బాబా దగ్గరకు వెళ్ళి వారికి పాద నమస్కారం చేసుకొన్నాను. వారు ఆశీర్వదించి ఆజ్మీరు షరీఫ్ ఫోటో ఒకటి, దారము, మిఠాయిలు యిచ్చి వెళ్ళారు. రాత్రే ఆజ్మీర్ నుండి ఒక భక్తుడు వచ్చాడు అని చెప్పారు.

12. 1992-1998 ప్రాంతంలో దర్గా వద్ద ఒక అవధూత తిరుగుతుండేవారు. ఆయన చింపిరి గుడ్డలు కట్టుకొని, తలపై మరాఠీ వారి మాదిరి తలగుడ్డ పెద్దది చుట్టి, చేతిలో ఒక కర్ర ఉండేవి. ఎవరైనా టీ యిప్పిస్తే త్రాగేవారు. దాదాపు ఎవరూ సమీపించేవారు కాదు. ఆయన నాకు ఆశీర్వాదము ఇచ్చేవారు. యిద్దరం కలిసి టీ త్రాగేవాళ్ళం. నా బంధువు ఒకతనికి చర్మ వ్యాధి వచ్చింది. నేను ఈ అవధూతతో ఆ విషయం చెబితే ఆయన ఆ రోగి పేరు, నక్షత్రం నాచే ఒక చీటీ మీద వ్రాయించి తన జేబులో పెట్టుకున్నారు. ఆ తర్వాత కొన్ని రోజులలోనే వ్యాధి తగ్గు ముఖం పట్టింది. భగవాన్ శ్రీ గొలగమూడి వెంకయ్యస్వామివారు, దత్తావధూత శ్రీ

పట్నం బజారు బాబాగారు యిలానే చేసేవారు. ఒకసారి నేను బాజీ దర్గాకు (కాకాని) వెళ్ళాలని సంకల్పించి ముందు శ్రీ కాలేమస్తాన్ షా వలియా దర్గా, దత్తావధూత శ్రీ పట్నంబజారు బాబావారిని దర్శించి బాజీ దర్గాకు వెళ్ళాను. యిచ్చట శ్రీ మస్తాన్ దర్గాలో నాకు అవధూత బయట కూర్చొని ఆశీర్వాదమిచ్చారు. నేను కాకాని బాజీ దర్గాకు వెళ్ళంగానే నాకు ఆయన దర్గా బయట కూర్చొని ఏదో తనలో తాను కూడ పలుకుక్కుంటూ దర్శనమిచ్చారు. నేను యిచటినుండి అచటికి సుమారు 25 నిముషాల్లో చేరుకున్నాను. ఈయన అచటికి ఎలా వచ్చారో దైవానికే ఎరుక.

సద్భావనలు, సత్సాంగత్యము, సత్ప్రవర్తన నీ కరుణా కటాక్షవీక్షణాల వలననే కలుగుతాయి. నీ సేవ మేము ఎల్లప్పుడూ చేసే భాగ్యాన్ని మాకు కల్గించుదేవా! ఓ దత్తావధూత! ఓ మహనీయ! మహిమాన్విత చక్రవర్తీ! నీ అభయ హస్తాన్ని మా మీద, మా గృహము మీద, నీ భక్తులందరి మీద ఎల్లప్పుడూ వుంచు దేవా! నీకిదే మంగళ నీరాజనము. అనంతకోటి సాష్టాంగ నమస్కారములు. నా దుష్కర్మ నిన్ను స్మరించకుండా అడ్డుపడకుండా నీ కృపా కటాక్షములు మాపై ఎల్లప్పుడూ కురిపించు దేవా!

**పిలిస్తే పలికే దైవం శ్రీ మస్తాన్ బాబాగారు:** ఎవరు బాబావారిని నమ్మి సేవిస్తే వారి కష్టాలు గట్టెక్కినట్లే. ఎటువంటి రోగమైనా సరే మస్తానయ్యగారిని నమ్మి ప్రదక్షిణలు చేసినా, దర్గాలో ప్రార్ధనలు చేసినా, కొబ్బరికాయలు కొట్టినా, బీదలకు అన్నదానం చేసినా, బావిలోని తీర్థం తాగినా, బాబావారి తాయత్తు ధరించినా, దర్గాను మనస్సులో స్మరించినా వారి కష్టం గట్టెక్కుతుంది. ఓ మస్తాన్ బాబా నన్ను, కరుణించరావా బాబా నా కష్టాలను దూరం చేసి నాకు, నా కుటుంబానికి, నా బంధువులకు, నా స్నేహితులకు ఆయుష్షు, ఆరోగ్యము, ఐశ్వర్యము, ఆనందము, సౌఖ్యము, సర్వతోముఖాభివృద్ధి, ఉద్యోగ వ్యాపారాభివృద్ధి నా బిడ్డలకు చక్కటి విద్యా బుద్ధులు, సంస్కారము, గృహ సౌకర్యము, ఆర్థికాభివృద్ధి వీటన్నిటినీ మించి **నీ యెడల భక్తి, గౌరవము కల్గించు తండ్రీ! నేను ఎల్లప్పుడూ మంచి ప్రవర్తన కలిగి, ధార్మిక జీవనాన్ని గడిపేటట్లు నన్ను కరుణించు దేవా!**

**జహీర్‌గారు, ఫోన్ నెం: 99492 41841**

1. మా తల్లికి అనారోగ్యమై ఏమి తిన్నా, త్రాగినా వాంతులు అవటంతో చివరకు మంచినీళ్ళు కూడా త్రాగలేకున్నది. డాక్టర్లకు చూపిస్తే పరీక్షలు

చేశారు కానీ, ఎందువల్ల ఇలా అయ్యిందో చెప్పలేకున్నారు. ఇచ్చిన మందులు వాడినా గుణం లేదు. మేము మా అమ్మను దర్గాకు తీసుకువెళ్ళి 5 రోజులు నిద్ర చేశాము. ఎలా వచ్చిన రోగం అలానే పోయింది.

2. నా భార్యకు కడుపులో నొప్పి వచ్చి చాలా బాధ పడుతోంది. డాక్టర్లకు అర్ధం కాలేదు. దర్గాకు వెళ్ళి నిద్ర చేసిన తర్వాత కడుపులో నొప్పి తగ్గింది. **సద్గురు దర్శనం సర్వవ్యాధి నివారణం కదా!**

**అమీన్ గారు, ఫోన్ నెం: 99660 59027**

నాకు ఒకసారి అనారోగ్యమై నా సైకిల్ షాపు ప్రక్కనుండే డాక్టర్ దగ్గరకు వెళితే ఆయన పరీక్షలు చేయించి నాకు టైఫాయిడ్ అని నిర్ధారించారు. నేను రెండు రోజులు యిబ్బంది పడ్డాను. మూడవరోజు డాక్టర్ దగ్గరకు వెళ్ళే ముందు నల్లమస్తాన్ బాబా దగ్గరకు వెళ్ళి ప్రదక్షిణలు చేసి, తీర్థము, విబూధి తీసుకొని వెళ్ళాను. మార్గమధ్యంలో చాలా హుషారుగా వున్నాను. డాక్టర్ నన్ను చూసి చాలా ఆశ్చర్యంతో రోజులు మారిపోయాయయ్యా, మా కాలంలో టైఫాయిడ్ వస్తే 10-15 రోజులు యిబ్బంది పడాలి, నీకు రెండు రోజుల్లో తగ్గిందంటే నీవు పూజించే నల్లమస్తాన్‌గారి దయేనని చెప్పాడు. ఈ విధంగా నాకు విశ్వాసం కల్గించి అప్పుడప్పుడు దర్శించే నన్ను రెగ్యులర్‌గా ఆయన దర్శనానికి రప్పించుకున్నారు.

**పాషావలి, నల్ల చెరువు చివర, అమీన్ నగర్, కొత్తకాలని**

ప్రతి శుక్రవారం నల్లమస్తాన్‌గారిని దర్శిస్తుంటాను. ఒకసారి ఒక వారం రోజుల పాటు కడుపు నొప్పితో బాధ పడ్డాను.నల్ల చెరువు 20వ లైనులో వుండే డాక్టరు దగ్గరకు వెళ్ళి చూపిస్తే, ఆయన ఎనీమా చేయించి కడుపులో పూత వుందని ఆపరేషన్ తర్వాత రోజు చేద్దామని చెప్పాడు. ఆ రోజు రాత్రి దర్గాకెళ్ళి మస్తానయ్యను దర్శించాను. ఆ రోజు రాత్రి కలలో ఒక డాక్టర్ వచ్చి నా కడుపు పరీక్ష చేసి ఆపరేషన్ చేశారు. తెల్లవారేసరికి కడుపులో నొప్పిలేదు. కడుపంతా పచ్చి పుండుగా వుంది. డాక్టర్ దగ్గరకి వెళ్ళి చూపిస్తే ఆయన ఆపరేషన్ అవసరం లేదన్నాడు. ఈ విధంగా మస్తానయ్య స్వామి స్వప్నంలో ఆపరేషన్ చేసి వారం రోజుల నుండి బాధ పడుతున్న కడుపు నొప్పి తగ్గించి రక్షించారు.

**రామరాజుగారు, ఫోన్ నెం: 99499 78998**

మా అబ్బాయి సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ డిగ్రీ చేశాడు. కానీ 2009 సం॥లో ఆర్థిక మాంద్యం వలన ఉద్యోగం రాలేదు. నేను డిసెంబరు నెల

25 వ తారీఖున మస్తానయ్య దర్గా దర్శనానికి వెళ్ళి మస్తానయ్యతో మా వాడికి డిసెంబరు 30 వ తారీఖు కల్లా ఉద్యోగం రావాలి అని మనస్ఫూర్తిగా చెప్పుకున్నాను. తర్వాత హైదరాబాదులో వుండే నాకు తెలిసిన ఐ.ఎ.ఎస్.ఆఫీసర్‌కి (కుటుంబ స్నేహితుడు) ఎప్పుడూ ఫోన్ చేయనిది చెయ్యాలన్పించి ఫోన్ చేసి మా అబ్బాయి ఉద్యోగం సంగతి తెలిపితే ఆయన మా అబ్బాయిని తర్వాతరోజు తీసుకురమ్మన్నారు. ఆయన దగ్గరకు వెళితే వాళ్ళ కంప్యూటర్ సెక్షన్ ఛీఫ్‌ని మా అబ్బాయితో మాట్లాడమని చెప్పారు. మా అబ్బాయిని ఇంటర్వ్యూ చేసి, రెండు నెలలు జీతం లేకుండా ఒక ప్రాజెక్టు పని చేయించారు. మా అబ్బాయి పనితనం నచ్చి నెలకి 5,000 రూపాయల స్టయిఫండ్ మంజూరు చేశారు. నేను మస్తానయ్యతో చెప్పుకున్న వెంబడే నాకు బాబా ప్రేరణనిచ్చి ఎప్పుడూ చెయ్యని ఐ.ఎ.ఎస్ ఆఫీసరుకి ఫోను చేయించారు. అంతేకాక మా అబ్బాయికి అప్పటిదాకా లేని ఉద్యోగాన్ని కల్పించి ఇచ్చారు. ఓం లీలాకల్పిత బ్రహ్మాండమండలాయై నమ: , ఓం సంకల్పిత సర్వలోకాయ నమ:, ఓం కరుణామూర్తయే నమ:

**అజీజ్ గారు, ఫోన్ నెం: 99632 43858**

మా బావమరిదికి కడుపులో నొప్పి, వాంతులతో బాధపడుతూ డాక్టరు దగ్గర వారం రోజులువున్నా తగ్గలేదు. ఒకరోజు మస్తాన్‌బాబా దర్గాకు వచ్చి కడుపు నొప్పి తగ్గితే కొబ్బరికాయ కొడతానని చెప్పుకున్నాడు. ఆ తర్వాత రోజుకల్లా కడుపు నొప్పి తగ్గిపోయింది.

**మురళీకృష్ణ, పుత్తూరు డాక్టరు, ఫోన్ నెం: 94404 40857**

మా నాన్నగారు పుత్తూరు నుండి 60 సం॥ క్రితం గుంటూరు వచ్చారు. దర్గాకు ఎదురు పుత్తూరు శల్య వైద్యశాలను ప్రారంభించారు. నేను చిన్నప్పటినుండి దర్గాకి వెళుతుండేవాడిని. నాకు స్వంత ఇల్లు లేదు. ఒక ఇల్లు నచ్చి, బాబా దగ్గరకు వచ్చి ఆ యింటి యజమానితో ఒప్పందం కుదర్చమన్నాను. ఒప్పందం కుదిరింది. తర్వాత ఆ యజమాని ఎక్కువ ధరకి ఇంకొకరితో ఒప్పందం కుదిరి రిజిస్ట్రేషన్ చేయించటానికి వెళ్ళారని తెలిసింది. ఈ విషయం నాకు తెలిసి నేను దర్గాకు వచ్చి మస్తానయ్యతో 'నీకు చెప్పుకొని ఒప్పందం కుదుర్చుకున్నాను. నాకు ఇల్లులేదు. మీరే ఈ ఇంటిని యిప్పించాలి అని చెప్పుకున్నాను'. మస్తాన్‌బాబా ఏమి ప్రేరణ పెట్టారో కానీ చాలా చిత్రంగా నేను బాబాకు చెప్పుకున్న తర్వాత రోజే ఆ యింటి యజమాని వచ్చి మేము ఒప్పందం చేసుకొన్న రేటుకే యిల్లు అమ్మాడు. సర్వ ప్రేరణాధికారిణే నమ:

**జయప్రద (గుంటూరు), ఫోన్ నెం: 99125 13839**

భరద్వాజ మాష్టారుగారు చెప్పారని నల్లమస్తాన్‌బాబా దర్గాకు వెళుతుంటాను. ప్రత్యేకంగా చెప్పాల్సింది అంటే నల్లమస్తాన్‌గారి సమాధి దర్శనం చేసుకొన్న మొదటి రెండు రోజులు మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. ఆయన దర్గా దర్శనం చేసుకొంటే ధ్యానానికి మనస్సు ఉన్ముఖమవుతుంది. 2010 జనవరి 1 న భరద్వాజ మాష్టారిగారి సమాధి ఒంగోలులో దర్శించి ఇంటికి వచ్చేటప్పుడు దర్గా దర్శనం చేసుకొన్నాను. ఆ రోజు శుక్రవారం అవటంతో చాలామంది భక్తులు ప్రార్ధనలు చేసుకొంటున్నారు. నేను, ఉషగారు మొదటి అంతస్తులో ధ్యానం చేసుకోవటానికి వెళ్ళాము. అక్కడ ఎవరూ లేరు. మా వస్తువులన్నీ ప్రక్కన పెట్టి ధ్యానానికి కూర్చొని 10ని॥లు ఆగి లేస్తే నా ఒడిలో 10 పైసల బిళ్ళ వున్నది. అక్కడ పిల్లలు లేరు. ఎవరూ వచ్చి అలా వేయటానికి ఆస్కారంలేదు. ఉషగారు, నేను ఆశ్చర్యపోయాము. ఆ ప్రసాదానికి అర్ధం నల్లమస్తాన్‌బాబాగారికే తెలియాలి.

**చిట్టెమ్మగారు, ఫోన్ నెం: 97059 40865**

మా పాప గర్భిణిగా వుండగా గ్రహణం పట్టింది. గ్రహణ సమయంలో గర్భిణిలు కదలకుండా వుండాలని, కదిలితే కడుపులో వున్న బిడ్డకు ప్రమాదం అని శాస్త్రం. అలాంటి సమయంలో మూత్ర విసర్జనకు వెళ్ళింది. ఇది చూసి ఏడుస్తూ మగతగా పడుకున్నాను. నా స్వప్నంలో మస్తాన్‌బాబాగారు కావడి వేసుకొని వచ్చి 'అమ్మా చిట్టీ! ఏమిట్రా నీ బాధలు?' అంటే జరిగిన విషయం చెప్పాను. వెంబడే ఆకాశంలో నుంచొని వున్న సూర్యచంద్రులను తలొక ప్రక్క చూపించారు. సూర్యచంద్రులను చూడలేకపోతున్నాను. ఒక ప్రక్కనుండి పాము వస్తోంది. "అమ్మా నేనున్నాను కదా! భయపడకు ఏడవకు" అని బాబా అన్నారు. వెంబడే మెలకువ వచ్చింది. తెలిసిన 90సం॥ పెద్దమ్మగారి దగ్గరకెళ్ళి విషయం చెపితే ఆవిడ నన్ను 'నీవు ఎంతో పుణ్యం చేసుకొన్నావు, ఈ విషయం ఎవరికీ చెప్పకు. నీకు కనపడిన మస్తాన్‌బాబా గారు శివుడేనమ్మా, శివాలయానికి వెళ్ళి టెంకాయ కొట్టి , పులగం భోజనం చేసి ఇవాళ నేల మీద పడుకోమని' చెప్పింది. అలానే చేస్తే తర్వాత రోజు మగతగా పడుకున్నప్పుడు మస్తాన్‌బాబాగారు స్వప్నంలో కనపడి "అమ్మా బాబు పుడతాడు గాని నా పేరు పెట్టమ్మా" అని చెప్పి వెళ్ళిపోయారు. అట్లానే మా పాపకు మగపిల్లవాడు పుట్టాడు. పుట్టిన తర్వాత మూడవరోజున పిల్లవాడు గుక్కపెట్టి ఏడుస్తున్నాడు. ఎంత సముదాయించినా ఏడుపు తగ్గలేదు. డాక్టర్లకి కూడా ఎందుకు ఏడుస్తున్నాడో అర్ధం కాలేదు. నాకు

తెలియకుండా బిగ్గరగా 'ఏయ్ శ్రీనివాసా నోరు మూపించు, నీకేమో తలనీలాలు, నాకేమో పేరు' అని మాట్లాడాను. వెంబడే ఏడుపు ఆపేశాడు. తర్వాత మస్తాన్‌గారి పేరు, వెంకటేశ్వరస్వామికి తలనీలాలు యిచ్చాము. పిల్లవాడు ఆరోగ్యంగా వున్నాడు.

**దీప్తి, ఫోన్ నెం. 90304 04536**

1. చిన్నప్పటి నుండి 8వ తరగతి వరకు మస్తాన్‌బాబా దర్గాకు వెళ్ళేదాన్ని. తర్వాత వెళ్ళటం మానేశాను. 2010 మార్చిలో అనుకోకుండా నేను మస్తాన్ దర్గాకు వెళ్ళాను. అప్పటికే నా మనస్సు చాలా గందరగోళంగా వుంది. ముఖ్యంగా 2006 నుండి మా యింటి మీద నడుస్తున్న కోర్టుకేసు నన్ను యిబ్బంది పెడుతోంది. సివిల్స్ పరీక్షలకు ప్రిపేర్ అవలేకున్నాను. మస్తాన్‌బాబాతో మా యింటి కోర్టుకేసు త్వరగా పరిష్కరించమని చెప్పుకున్నాను. నేను యింటికి వచ్చేసరికి అప్పటిదాకా గందరగోళంగా వున్న మనస్సు ప్రశాంతమైంది. తర్వాత రోజు మాకు వ్యతిరేకంగా వాదించే లాయరు మా నాన్నగారితో ఎన్నడూ సామరస్యంగా మాట్లాడనిది ఎలా త్వరగా పరిష్కరించాలో మాట్లాడి అలా చేద్దామని ఒప్పుకున్నారు. నాకు ఈ రెండు విషయాలతో మస్తాన్‌బాబా మీద నమ్మకం ఏర్పడింది. నా పరీక్షలు చాలా బాగా వ్రాయగలిగాను. మా ఇంటి కోర్టు కేసుకూడా త్వరలో మస్తాన్‌బాబా పరిష్కరిస్తారని నమ్ముతున్నాను.

2. ఒక కంపెనీలో పని చేస్తున్నప్పుడు నేను, ఒక కొలీగ్ ఇష్టపడి పెళ్ళిచేసుకుందామనుకొని యింట్లో పెద్దవాళ్ళను అడిగితే మా యింట్లో ఒప్పుకున్నారు కానీ నా కొలీగ్ వాళ్ళ తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. దాంతో దాదాపు ఖాయమనుకున్న పెళ్ళి ఆగింది. దాంతో ఒకరోజు ప్రేమ, పెళ్ళిళ్ళ గురించి విపరీతంగా ఆలోచిస్తూ మేడ మీద నుండి దూకి ఆత్మహత్య చేసుకోబోయాను. మా అన్న సరిగ్గా సమయానికి నా చెంపమీద కొట్టేసరికి నేను స్పృహ తప్పి పడిపోతూ మస్తాన్‌బాబా, మస్తాన్‌బాబా అని అంటున్నాను. నన్ను ఆరోజు మస్తాన్‌బాబా దర్గాకు తీసుకొచ్చారు. నేను 3 రోజులు నిద్రలు చేశాను. నా జీవితం మీద ఎంతో విశ్వాసం వచ్చింది. నేను సివిల్స్‌లో మంచి మార్కులు పొంది ఉన్నత స్థాయికి వెళ్ళాలని పట్టుదల వచ్చింది.

3. నా స్నేహితుడు జలీల్ తండ్రి అకౌంటెంట్. ఆయనకి త్వరలో పెద్దమొత్తంలో డబ్బు రావల్సివుంది. దాన్ని దృష్టిలో పెట్టుకొని స్వంత ఇల్లు కట్టడానికి చాలా చోట్ల అప్పు చేశారు. కొన్ని చోట్ల 2-3 రూపాయల వడ్డీకి డబ్బు తెచ్చారు. ఇల్లు నిర్మాణం కొంత అయిన తర్వాత రావల్సిన డబ్బు

రావట్లేదని తెలిసింది. అంతే ఆయనకు ఆలోచనలు ఎక్కువై ఆత్మహత్య చేసుకోవటానికి నిర్ణయించుకున్నారు. ఆ సమయంలో జలీల్ నాకు చెప్తే నేను మస్తాన్‌బాబా దర్గాకు వెళ్ళమని చెప్పాను. జలీల్ వెళ్ళి బాబాకు మ్రొక్కుకొని వచ్చాడు. చాలా ఆశ్చర్యంగా పరిస్థితులన్నీ చక్కబడి కడుతున్న ఇల్లు అమ్మేసి ఒక ఫ్లాట్ తీసుకున్నారు. జలీల్ చేసిన ప్రార్థనకి పరిస్థితులన్నీ మారిపోయి అప్పులన్నీ తీర్చేసి ఇప్పుడు హాయిగా వున్నారు.

**మస్తాన్‌వలీ, ఎమ్.వి. టింబర్ డిపో, 94410 77301**

మా తాతల దగ్గర నుండి మస్తాన్‌బాబాగారి దర్శనం చేసుకునేవారు. మా అమ్మ మస్తాన్‌బాబా మీద విశ్వాసంతో నాకు ఆయన పేరు పెట్టింది. నాకు 2009 ఏప్రిల్‌లో నా భాగస్థుల వ్యతిరేక చర్యల వలన నా టింబర్ వ్యాపారంలో 10 లక్షల రూపాయల నష్టం వచ్చింది. అంతేగాక గవర్నమెంటు అధికారులు నా డిపోను మూసివేశారు. మనస్సంతా గందరగోళంగా వుండి మస్తాన్‌బాబా దర్గాకు వెళ్ళి మనస్ఫూర్తిగా ప్రార్థించుకున్నాను. తర్వాతరోజు నుండి ఏ భాగస్థులైతే నాతో వ్యతిరేకంగా ప్రవర్తించారో ఆ భాగస్థులే నేనేమీ అడగకుండానే నాకు ఎంతో తోడ్పడ్డారు. నా డిపో లైసెన్సును క్యాన్సిల్ చేయాల్సిన గవర్నమెంటు అధికారులు మనస్సు మార్చుకొని నా లైసెన్సు కాలాన్ని మరికొంతకాలం పొడిగించారు. నా డిపోను 2009 జూన్‌లో మరలా ప్రారంభించాము. ఇప్పటిదాకా ఏమీ ఇబ్బంది లేకుండా వ్యాపారం సాగుతోంది. వ్యాపారంలో వచ్చిన 10 లక్షల రూపాయల నష్టం నుండి బాబా దయ వలన కోలుకున్నాము. వ్యాపారం దెబ్బ తినకముందు బాబా దర్శనానికి రోజూ వెళ్ళని నేను ఇప్పుడు ప్రతిరోజూ బాబా దర్శనం చేసుకోవటమే కాకుండా బాబాకు చెప్పకుండా ఏ పనీ ప్రారంభించను.

తల్లిదండ్రులు భక్తితో బాబాకు చేసిన సేవకు వారి సంతతిని ఎలా రక్షించి భగవంతుని మీద విశ్వాసం కలిగిస్తారో ఈ లీల చెపుతోంది.

**రాణిగారు, హైదరాబాద్, ఫోన్ నెం: 98492 90155**

1. 2006 డిసెంబరులో మా అబ్బాయి మన దేశంలోని మంచి సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం మానేసి అమెరికాలో ఉద్యోగం చేయటానికి వెళ్ళాడు. 2007 మార్చిదాకా అంటే దాదాపు మూడు నెలలు ఉద్యోగం రాలేదు. నాకు ఈ విషయం తెలిసి నేను నల్లమస్తాన్‌బాబాకు మా అబ్బాయికి మంచి ఉద్యోగం వచ్చేలా చేయమని మ్రొక్కుకున్నాను. తర్వాత కొన్ని రోజులకే చాలా మంచి కంపెనీలో ఉద్యోగం వచ్చింది. వెంటనే బాబాకు ఇస్తానన్న దక్షిణ ఇచ్చి నా మ్రొక్కు తీర్చుకున్నాను.

2. మా అమ్మాయి వాళ్ళు అమెరికాలో వుంటారు. మా అమ్మాయికి ఒకసారి జన్యులోపం వల్ల అబార్షన్ చేశారు. రెండవసారి గర్భం ధరించినప్పుడు పిండం గర్భసంచిలో కాకుండా ప్రక్కన ట్యూబులో పెరుగుతుండడం వలన చాలా కష్టం మీద అబార్షన్ చేయగలిగారు.అబార్షన్ చేసిన ముస్లిం డాక్టరు కూడా 'మేమేమీ దేవుళ్ళము కాదు కదా' అని చెప్పారే కానీ మరలా పిల్లలు పుడతారో లేదోనని చెప్పలేకపోయాడు. ఈ విషయం తెలిసిన వెంటనే మస్తాన్‌బాబాకు మా అమ్మాయికి పిల్లలు సలక్షణంగా పుడితే దక్షిణ ఇస్తానని మ్రొక్కుకున్నాను. 2009 నవంబరులో మా అమ్మాయికి సుఖప్రసవమైంది. మగపిల్లవాడు పుట్టాడు. తల్లి, బిడ్డ క్షేమంగా వున్నారు.

బాబాను తలుచుకున్న వెంటనే మా అబ్బాయికి మూడు నెలలనుండి రాని ఉద్యోగం రావటం, రెండుసార్లు మా అమ్మాయికి అబార్షన్ జరిగి అమెరికాలాంటి దేశంలోనే మా అమ్మాయికి పిల్లలు పుడతారో లేదోనని డాక్టర్లు చెప్పలేకపోయినప్పుడు నేను బాబాకు మ్రొక్కుకున్న తర్వాత ఏ ఇబ్బందీ లేకుండా సుఖప్రసవమవటం, సలక్షణంగా నా మనవడు పుట్టటం చూసిన తర్వాత మస్తాన్‌బాబా మీద విశ్వాసం బాగా పెరిగింది.

**రామ్మోహనరావుగారి (ధర్మకర్త) భార్య ఇలా చెపుతున్నారు.**

ప్రతిరోజూ ఉదయం 5 గంటలకి పూజ, ఆరతి, దీపారాధన, సాంబ్రాణి వేయటం చేస్తుంటాము. ఒకరోజు పూజ అయిన తర్వాత పడుకుంటే మస్తాన్‌బాబా కలలో కనపడి 'పడుకోకు, ఇంకొంచెం ముందర రామ్మా!' అని అన్నారు. నాకు బాబాగారు నన్ను ఉదయం 4 గంటలకి రమ్మంటున్నారనిపించింది. మస్తాన్‌బాబాగారి సమాధికి వచ్చే ఇద్దరు భక్తులకు కూడా బాబా కనపడి నన్ను ఉదయం ముందర రమ్మనమన్నారని చెప్పారు. అప్పటినుండి ఒకవారం అలానే 4 గంటలకి రావటం జరుగుతుంది, తర్వాత నుండి 5 గంటలకు రావటం జరుగుతుంది. ఎప్పుడు నన్ను బాబా కరుణించి ఉదయం 4 గంటలకల్లా దర్గాకి రప్పించుకుంటారో అనుకుంటున్నాను. నాకు స్వప్నంలో చెప్పటమే కాకుండా మరో ఇద్దరి భక్తులకు బాబా కలలో కనపడి చెప్పటం చూస్తే స్వప్నంలో సద్గురు దర్శనం కావటం ఏ మాత్రం యాదృచ్ఛికం కాదని, ఆయన చెప్పిన ఆదేశాన్ని మన ప్రయత్నలోపం లేకుండా తు॥చ॥ తప్పక ఆచరించాలని గుర్తుంచుకోవాలి.



# భగవాన్ శ్రీశ్రీశ్రీ వెంకయ్య స్వామి

## భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి దారము - పాట



**దారములిచ్చే వెంకయ్య స్వామి - మా 'ఆధారము' నీవేగా**
**భారము మోసి బాధలు తీర్చే - స్వామి నీవేగా - మా స్వామి నీవేగా**
ఓం నారాయణ - ఆది నారాయణ - ఓం నారాయణ **॥దారములిచ్చే॥**

మాలో ఉండే దుష్టబుద్ధులకు కళ్ళెము నీ దారం
మా కర్మపరంగా వచ్చు బాధలకు మీ దారమే ఆధారం
చిక్కుముడులుగా ఉన్న బ్రతుకులకు సూత్రం నీ దారం
సర్వరోగ నివారిణిగా శుభములు కూర్చును నీ దారం
ఓం నారాయణ-ఆదినారాయణ-ఓం నారాయణ **॥2॥ ॥దారములిచ్చే॥**

గురవయ్య స్వామి, రోశిరెడ్డి తాత, తులశమ్మ, వక్కెమ్మలు
(పెసల) సుబ్బరామయ్య, మాకానిగారు నీ మహిమకు సాక్ష్యాలు
భాగవతోత్తములయ్యిరి ఎందరో - నీ 'శుభదారం' దీవెనతో
గొలగమూడిలో వైకుంఠ ద్వారం నీవిచ్చే ఆ దారం
ఓం నారాయణ-ఆదినారాయణ-ఓం నారాయణ **॥2॥ ॥దారములిచ్చే॥**

సర్వశక్తులను దారములో నిక్షిప్తం చేశావా!
నీ గొర్రెలన్నింటిని దారముతో నీ దరికే చేర్చావా!
జన్మజన్మలకు నీ దారంలో మా బంధం ఉంచుమయా
సదాస్మరామి వెంకయ్య స్వామి - శరణం శరణమయా
ఓం నారాయణ - ఆదినారాయణ - ఓం నారాయణ **॥2॥ ॥దారములిచ్చే॥**

నీదు పలుకులే నిత్యసత్యాలై ఇలలో నిలిచెనయా
నీ తంబుర నాదం తుంబుర గానం మరిపెను ఓ స్వామి
నీ గుండం చుట్టూ తిరిగిన చాలు కర్మ నశించునయా
నీ దర్శన భాగ్యం పొందిన చాలు జన్మ ధన్యమయ్య-మా జన్మ ధన్యమయ్యా
ఓం నారాయణ-ఆదినారాయణ-ఓం నారాయణ **॥2॥ ॥దారములిచ్చే॥**





## డాక్టర్ వెంకయ్య స్వామి........పాట

ఆహా నీ వైద్యము! ఎంత విచిత్రం
స్వామి నీ వైద్యము మహా విచిత్రం - స్వామి నీ వైద్యము మహా విచిత్రం
వెంకయ్య స్వామి నీ వైద్యము మహా విచిత్రం ॥ 2 ॥

క్షయ వ్యాధికిచ్చావు - బొంతజెముడు పాల వైద్యం
చలి జ్వరానికిచ్చావు - పచ్చి శనక్కాయ వైద్యం
బుగ్గలూటి కురుపుకు - నీ ఎడమకాలి దుమ్ము వైద్యం
బిడ్డ పొట్టగడ్డకు - దిగుడు బావి నీళ్ళ వైద్యం **॥ఆహా! నీ వైద్యము॥**

పిచ్చిపట్టిన వానికి - గుండంలోని పొగ వైద్యం
తేలు, పాము కాట్లకు - మంత్రించిన గుడ్డ వైద్యం
వాస్తుకాని ఇళ్ళకు - నీ వాక్కుతోనే వైద్యం
పంట రాని చేలకు - ఆదొరువు నీళ్ళ వైద్యం **॥ఆహా! నీ వైద్యము॥**

గర్భశోకమైన తల్లికి - రెండు రోజుల భజన వైద్యం
కడుపునొప్పి వ్యాధికి - చెప్పకుండా అతిథి వైద్యం
పక్షవాత వ్యాధికి - చక్కెర స్వప్నం వైద్యం
మూత్రపిండాల వ్యాధికి - ఉప్పులేని తిండి వైద్యం **॥ఆహా! నీ వైద్యము॥**

పాము మచ్చల పొడ వ్యాధికి - నీ ఊధియే వైద్యం
ట్రాక్టరు క్రింద పడ్డవానికి - నీ కేకలే వైద్యం
కన్నీటికి కరిగిపోయే (స్వామి వెంకయ్య స్వామి) స్వామి వారి దివ్య వైద్యం
అందుకనే చేస్తాను - నా బ్రతుకే నీకు నైవేద్యం **॥ఆహా! నీ వైద్యము॥**

విడిపోయిన కాపురాలకు - నీ దర్శనమే వైద్యం
తాగుబోతువానికి - వాని మత్తుతోనే వైద్యం
కోడి పందాల వానికి - నీ కోడి కూతతో వైద్యం
అందరికి నీవు వైద్యం - నీకు మాత్రం కర్మ వైద్యం
అందుకే నీ లీలలు - అనుభవైక వైద్యం **॥ఆహా! నీ వైద్యము॥**

## మా యితర ప్రచురణలు:

| | | |
|---|---|---|
| 1 | అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) | 40 రూ॥ |
| 2 | అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English | 30 రూ॥ |
| 3 | అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil | 50 రూ॥ |
| 4 | అవధూత బోధామృతం – శ్రీ స్వామివారి బోధలు | 15 రూ॥ |
| 5 | శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు | 15 రూ॥ |
| 6 | భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small) | 5 రూ॥ |
| 7 | శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) | 5 రూ॥ |
| 8 | గురుస్తుతి | 7 రూ॥ |
| 9 | చూచి నేర్చుకో | 8 రూ॥ |
| 10 | శ్రీ మాష్టారుగారి బోధామృతం (నాకు తెలిసిన మాష్టారు(1,2భాగములు)–శ్రీ మాష్టారి మంచిమాట) | 40 రూ॥ |
| 11 | శ్రీ ధునివాలాదాదా చరిత్ర | 15 రూ॥ |
| 12 | శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము | 12 రూ॥ |
| 13 | శ్రీ బూర్లె రంగన్నబాబుగారి దివ్యచరితము | 8 రూ॥ |
| 14 | శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర | 4 రూ॥ |
| 15 | శ్రీ పూండీ స్వామి వారి దివ్యచరిత్ర | 15 రూ॥ |
| 16 | శ్రీ యర్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర | 5 రూ॥ |
| 17 | శ్రీ నరోపా గారి జీవిత చరిత్ర | 2 రూ॥ |
| 18 | వార్తాలాపము | 150 రూ॥ |
| 19 | దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) | 30 రూ॥ |
| 20 | శ్రీ నాంపల్లిబాబా గారి దివ్యలీలలు | 7 రూ॥ |
| 21 | శ్రీ వెంకయ్యస్వామి ఆరతులు | 5 రూ॥ |

### 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని పచ్చి సత్యాలు
4. నమ్మినవారికి సొమ్ము – నమ్మకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమ:
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమ:
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమ:
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మౌనబోధ
15. వాళ్ళు వుండేదాన్ని బట్టి కదయ్యా మనముండేది!
16. స్వామి అనుగ్రహము
17. మాష్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై ఘన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య శ్రీ భరద్వాజ మాష్టారు గారు
22. శ్రీ మాష్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర

### ఉచిత పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి (హిందీ)
2. శ్రీశ్రీశ్రీ నాంపల్లిబాబా గారి దివ్యలీలలు (చిన్నది)

**ప్రతులకు వ్రాయండి – శ్రీసాయి మాస్టరు సేవా ట్రస్టు,**
**గొలగమూడి, (వయా) సర్వేపల్లి**
**నెల్లూరు జిల్లా 524 321**